జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 323 | హైదరాబాద్, సెప్టెంబరు 13 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## టీ హబ్ రెండవ విడత ప్రారంభం

### టీ హబ్–2 ప్రారంభోత్సవానికి సిద్ధం : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌కు మణిహారమైన టీ–హబ్ రెండో దశ ప్రారంభానికి సిద్ధమైందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఇంక్యుబేటర్ నూతన భవనం నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చిందని ట్విట్టర్ ద్వారా తెలిపారు. 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణమైన టీ–హబ్ నూతన భవనం 2 వేలకుపైగా స్టార్టప్‌లకు కేంద్రంగా నిలువనుందని పేర్కొన్నారు. త్వరలో అందుబాటులోకి వచ్చే ఈ భవనం దేశంలోనే అతిపెద్ద, ప్రపంచంలో రెండో పెద్ద ఇంక్యుబేటర్‌గా టీ–హబ్ నిలువనుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తద్వారా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గుజరాత్ కొత్త సీఎంగా భూపేంద్ర పటేల్

గాంధీనగర్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: గుజరాత్ కొత్త సీఎంగా భూపేంద్ర భాయ్ పటేల్‌ను ఎంపికచేశారు. విజయ్ రూపానీ రాజీనామా అనంతరం నేడు గాంధీనగర్‌లో సమావేశమైన బీజేపీ శాసనసభాపక్షం ఘాట్ లోడియా ఎమ్మెల్యే భూపేంద్ర పటేల్‌ను తమ నాయకుడిగా ఎన్నుకుంది. మాజీ సీఎం విజయ్ రూపానీ భూపేంద్ర పేరును ప్రతిపాదించగా నితిన్ పటేల్ సమర్థించారు. మిగతా ఎమ్మెల్యేలంతా మద్దతు పలికారు. 2022లో గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో విజయ్ రూపాని కన్నా సమర్థుడు కావాలని బీజేపీ అధిష్టానం కొత్త సీఎంను తీసుకొచ్చింది.





### రాహుల్‌ని అధ్యక్షుడిగా చేయాలంటూ ఎన్‌ఎస్‌యూఐ ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: రాహుల్ గాంధీని తిరిగి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ప్రకటించాలని యూత్ కాంగ్రెస్ అప్పట్లో ప్రతిపాదించింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగమైన భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ఎస్‌యూఐ) కూడా ఇదే ప్రతిపాదన చేసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన 'సంకల్ప్' అనే కార్యక్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. (మిగతా 2లో..)

## ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకుంది: మోదీ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ సమయంలో ఢీలా పడిన ఆర్థిక వ్యవస్థ అంతకంటే తొందరగా పుంజుకుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం అన్నారు. తాజా డేటా ప్రకారం.. దేశవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ బలపడిందని, ఏప్రిల్–జూన్ మధ్య 20.1 శాతం వృద్ధి సాధించామని ఆయన అన్నారు. ఇంకా ప్రధాని మాట్లాడుతూ "కొవిడ్–19 కారణంగా ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లాయి. ఇండియా కూడా అనేక ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంది. అయితే మన ఆర్థిక వ్యవస్థ అనతి కాలంలోనే పుంజుకుంది. ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం ఏర్పడినప్పుడు మేము పీఎల్ఐ (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) పథకాలను ప్రారంభించాం. అవి మంచి ఫలితాలను ఇచ్చాయి" అని మోదీ అన్నారు. అంతే కాకుండా 21వ శతాబ్దంలో మనల్ని మనం ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో చూసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ అలాంటి స్థాయికి చేరడానికి చాలా అవకాశాలు ఉన్నాయని, వాటిని మనం సద్వినియోగం చేసుకోవాలని మోదీ అన్నారు.

## గణేశ్ విగ్రహాల నిమజ్జనం తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తాం: తలసాని



హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: ట్యాంక్‌బండ్‌లో గణేశ్ విగ్రహాల నిమజ్జనంపై రివ్యూ పిటిషన్ వేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైకోర్టు తీర్పుపై పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రేపు ప్రభుత్వం తరఫున హౌజ్ మోషన్ పిటిషన్ వేస్తామని తెలిపారు. హుస్సేన్ సాగర్‌లో యథావిధిగా నిమజ్జనం చేసేలా హైకోర్టు అవకాశం ఇవ్వాలని కోరారు. ట్యాంక్‌బండ్‌లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిమజ్జనం చేయకూడదని వినాయక చవితికి ఒక రోజు ముందు హైకోర్టు తీర్పు వచ్చిందని, అప్పటికే విగ్రహాలు మండపాలకు చేరాయన్నారు. ఇప్పటికిప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం సాధ్యంకాదని తెలిపారు. హైదరాబాద్‌లో కుంటల ఏర్పాటు ఇబ్బందితో కూడుకున్నదని, హైకోర్టు క్షేత్రస్థాయి పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో ముందస్తు ఆదేశాలిస్తే ఏర్పాట్లు చేసుకుంటామని వెల్లడించారు. హైకోర్టు పెద్దమనసు చేసుకుని తీర్పునివ్వాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పారు. నిమజ్జనం అయిన 48 గంటల్లో వ్యర్థాలు తీసివేస్తామని పేర్కొన్నారు. ట్యాంక్‌బండ్‌లో గణేశ్ విగ్రహాల నిమజ్జనం హైకోర్టు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిమజ్జనం చేయొద్దని తీర్పునిచ్చింది. మట్టి వినాయకులను మాత్రమే నిమజ్జనం చేయడానికి అనుమతించింది.

## 9/11 ఉగ్రవాదులతో సౌదీ ప్రభుత్వానికి సంబంధం లేదు..!: ఎఫ్‌బీఐ నివేదిక



అమెరికా, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: అమెరికాలో 9/11 దాడుల్లోని హైజాకర్లకు, సౌదీ అరేబియా పాలకులకు ఎటువంటి సంబంధం లేదని చెప్పే ఒక దర్యాప్తు నివేదికను ఎఫ్‌బీఐ నేడు విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడు బైడెన్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ స్థూపం వద్దకు వచ్చిన కొన్ని గంటల్లోనే ఎఫ్‌బీఐ దీనిని విడుదల చేసింది. గత వారం అధ్యక్షుడు కొన్నేళ్ల నుంచి ఉన్న పత్రాలను బహిర్గతం చేయాలని నిర్ణయించాక తొలిసారి దీనిని విడుదల చేశారు. ఉగ్ర దాడుల్లో మరణించిన వారి కుటుంబసభ్యులు కొన్నేళ్ల నుంచి సౌదీ పాత్ర పై దర్యాప్తు చేయాలని కోరుతున్నారు. అంతేకాదు, బాధితులు, బంధువులు ఈ సారి బైడెన్‌పై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారు. కీలక పత్రాలను విడుదల చేయకపోతే ట్విన్ టవర్స్ స్మారకమైన గ్రౌండ్ జీరో వద్ద కార్యక్రమానికి హాజరుకాకూడదని డిమాండ్ చేశారు. హౌఈ నేపథ్యంలో వచ్చే ఆరు నెలల్లో కీలక పత్రాలను బహిర్గతం చేయాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు బైడెన్ సూచించారు. ఆయన ట్విన్ టవర్స్ వద్దకు వచ్చిన గంటల్లోనే తొలిపత్రాలు విడుదల అయ్యాయి. లాస్ ఏంజెల్స్ సౌదీ దౌత్య కార్యాలయంలో పనిచేసిన వ్యక్తి హైజాకర్లకు రవాణాలో సాయం చేసిన ఇద్దరితో సంబంధాలు ఉన్నట్లు తేలింది. 2001 దాడుల విచారణలో పాల్గొన్న వారిలో కొందరు అధికారులు సౌదీ పాత్రపై కూడా దర్యాప్తు చేశారు. కానీ, ఇప్పటి వరకు విడుదల చేసిన పత్రాల్లో కొత్తగా సౌదీకి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలను చూపించలేదు. సౌదీ ప్రభుత్వం నుంచి సాయం పొందిన ఛారిటబుల్ ట్రస్ట్‌లతో సంబంధం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమెరికాలో అడుగుపెట్టిన నావాఫ్ అల్ హాజీమ్, ఖలీద్ అల్ మిహిదర్‌లకు ఒమర్ అల్ బయుమీ అనే వ్యక్తి సాయం చేశాడు. హాహలాల్ రెస్టారెంట్‌లో వీరితో భేటీ అయ్యారు. హైజాకర్లు శాన్ డియాగోలో ఒక అపార్ట్‌మెంట్ తీసుకోవడానికి ఒమర్ సాయం చేశాడు. ఈ నేపథ్యంలో సౌదీ ప్రభుత్వ పాత్రపై అనుమానాలు వచ్చాయి. ఈ క్రమంలో పలు దర్యాప్తులు నిర్వహించారు. మరోపక్క సౌదీ అరేబియా కూడా దాడుల్లో తన పాత్రను ఖండిస్తూ వస్తోంది.

## దేవుడి పేరిటే పాసుపుస్తకాలు

### సుప్రీంకోర్టు తీర్పుతో ఆ మేరకు చర్యలు దేవాదాయశాఖపై ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: దేవుడి మాన్యంగా ఉన్న అన్ని భూములకు ఆయా ఆలయ దేవుడి పేరిట పాసుపుస్తకాలు తీసుకోవాలని దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల్లోనూ ఆయా దేవుళ్ల పేర్లు నమోదు కావాలని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ క్రతువును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాదాయశాఖ అధికారులతో ఆ శాఖ కార్యాలయం నుంచి శనివారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ శాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్, ఇన్‌ఛార్జి అదనపు కమిషనర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "హైకోర్టు, ట్రైబ్యునల్‌లో ఉన్న దేవాలయ భూముల వివాదాలకు సంబంధించి మెమోలు దాఖలు చేయాలి. ప్రతి వాయిదాకు సంబంధిత అధికారులు విధిగా హాజరుకావాలి. ఆలయ భూముల లీజు వ్యవహారంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. లీజు బకాయిల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. ప్రధాన దేవాలయాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి. ఇతర ఆలయాల ఆధునికీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ఆలయ భూముల వినియోగం, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయాన్ని (మిగతా 2లో..)



## దళిత భేరి సభకు భారీగా బయల్దేరిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ శ్రేణులు



నెల్లికుదురు సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు భారీ ఎత్తున తిరుమలగిరి దళిత బేరి కి గుగులోత్ రాము నాయక్ ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్ వద్ద టపాసులు పేల్చి వైయస్సార్ తెలంగాణ పార్టీ జై అంటూ నినాదాలు ఇచ్చారు ఈ సందర్భంగా గుగులోతు రాము మాట్లాడుతూ వైయస్సార్ తెలంగాణ పార్టీ షర్మిలమ్మ బడుగు బలహీన ప్రజలకు అండగా నిలవనుందని, దళిత బంధు ఒక బూటకం అని కెసిఆర్ పాలనలో ఒక్క దళిత బిడ్డ కూడా అభివృద్ధికి నోచుకోలేదని హుజురాబాద్ ఎన్నికలకే దళిత బంద్ పరిమితం అన్నారు దళిత బేరి తెలంగాణ ప్రజలకు కెసిఆర్ బూటకపు కథ తేల్చి చెప్పడానికే షర్మిలమ్మ సమావేశాలు నిర్వహిస్తుందని పలికారు ఈ కార్యక్రమంలోబందెల అనిల్ గూడూరు మండల కన్వీనర్ అజ్మీరా రామచంద్రనాయక్ వెంకటేష్ బొజ్జ నాను సంతోష్ పాల్గొన్నారు

## భూకబ్జాలకు పాల్పడుతున్న అఖిలపక్షంలోని కాంగ్రెస్ నాయకులు

**టి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు బిడి కెల శ్రావణ్**

బెల్లంపల్లి సెప్టెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇద్దరు నాయకులు పట్టణంలోని ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని టిఆర్ ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం, సూరిబాబు అతని కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూములు అక్రమిస్తూన్నారని,ఎ ఎంసి ఏరియా రోడ్డుపక్కనే అక్రమంగా రూమ్ నిర్మాణం చేస్తున్నారని, అతని కుటుంబ సభ్యులు గాయత్రీ విద్యా సంస్థ పేరుతో స్థలం కబ్జా చేశారని ,నిరుద్యోగులకు ఆసరాగా ఉన్న ఎంప్లాయిమెంట్ కార్యాలయం గదులను కబ్జా చేశారాని,దశాబ్దాల క్రితం పట్టణ నడిబొడ్డున ఆప్కో ఫ్యాబ్రిక్ రూమ్ని కబ్జా చేసి ,ముఖేష్ డ్రెస్స్ న్ వారికి లక్షల రూపాయలకు అమ్ముకున్నారని,గత కొన్ని నెలల క్రితం ఒక మహిళ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేస్తే ,కొందరి నాయకులతో రహస్యంగా మంతనాలు జరిపి కేసుకాకుండా చేశారని,మత్తమారి గూడెంలో ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంను అక్రమంగా పట్టాచేపించుకున్నారని,నేడు అదే భూమికి రైతు బంధు తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకుడు మత్తమారి సూరిబాబు వీటన్నింటికీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరొక కాంగ్రెస్ నాయకుడు గెల్లి జయరాం ప్రజలు తిరస్కరించిననాయకుడని తన పబ్బం గడుపు కోవడానికి అఖిలపక్షం అంటూఇతర నాయకులను మోసం చేస్తున్న వైనం గత కొన్ని నెలల క్రితం బయటపడిందని, భార్యాభర్తల కేసు విషయంలో మధ్యవర్తిత్వం వహించి అరులక్షల రూపాయలు సొంతంగా వాడుకున్నారని, 1టౌన్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేస్తే,పోలీసులు కేసు చేశారని, బెల్లంపల్లి పాత గ్రంధాలయంలో అక్రమాలు




జరిగాయని టిఆర్ ఎస్ నాయకులు జిల్లా గ్రంధాలయం చైర్మన్ పై అసత్య ఆరోపణలు చేస్తే,అతనిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన వైనం మార్చి పోయారా అని ఆయన నిలదీశారు, అఖిలపక్షం నాయకులను మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను విడచి పెట్టాలని ఇతర పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారని. ఇకనైనా టీఆర్ఎస్ ఎమ్మెల్యే , ప్రజా ప్రతినిధులు, నాయకులపై,అసత్య ఆరోపణలు చేస్తే,మీరు చేస్తున్న అక్రమాలు, ఒక్కొక్కటి బయట పెట్టి మిమ్మల్ని ఉరిలోనుండి ప్రజల చేత వెల్లగొట్టేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేవెల్లి విజయ్,గోలి శివ,మొగురం అవినాష్, సుమంత్,తదితరులు పాల్గొన్నారు.

## దేవుడి పేరిటే పాసుపుస్తకాలు

(మొదటి పేజీ తరువాయి)

పెంచుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలి. ఆలయాల్లోని ఆభరణాలను గోల్డ్ డిపాజిట్ స్కీమ్ కింద బ్యాంకుల్లో జమ చేయటం ద్వారా ఆదాయంతోపాటు రక్షణ ఉంటుంది"' అని మంత్రి వివరించారు.

**2,622 ఎకరాల దేవుని మాన్యం స్వాధీనం**

పరాధీనంలోని 2,622 ఎకరాల దేవాలయ భూములను స్వాధీనం చేసుకున్నట్లు ఆ శాఖ అధికారులు శనివారం తెలిపారు. అత్యధికంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 1,040 ఎకరాలు, నల్గొండ జిల్లాలో 502 ఎకరాలు, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో మిగతా భూమిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## మంచిర్యాల జిల్లాలో పెద్దపులి కలకలం

మంచిర్యాల: మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని చిన్నగుడిపేట, కుమరంభీం జిల్లాలోని దహగాం మండలంలోని పోలంపల్లి గ్రామాల శివారు మధ్యలో ఆదివారం పత్తి చేలలో పెద్దపులి కనిపించడంతో కలకలం రేగింది. కూలీ పనులకు వెళ్లిన రైతులకు అక్కడక్కడా పత్తి చేలలో పులి అడుగుజాడలు కనిపించాయి. దీంతో వారు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అటవీశాఖ అధికారులు పులి పాదముద్రలను పరిశీలిస్తున్న క్రమంలో సమీపంలో పులి కనబడింది. పెద్దగా చప్పుడు చేయడంతో పులి అక్కడి నుంచి వెళ్లిపోయింది. ప్రజలను, రైతులను అటవీశాఖ అధికారులు అప్రమత్తం చేశారు.

## రాహుల్‌ని అధ్యక్షుడిగా చేయాలంటూ ఎన్ఎస్‌యూఐ ప్రతిపాదన

(మొదటి పేజీ తరువాయి)

"రాహుల్ గాంధీ అగ్రనేత, నిజాయితీ కలిగిన వ్యక్తి. విద్యార్థుల కోసం ఆయన తన బలమైన గొంతుకను వినిపించారు. అంతే కాకుండా విద్యార్థి సమస్యల పరిష్కారానికి ఆయన ఎప్పటికప్పుడు కృషి చేస్తూనే ఉన్నారు. విద్యార్థిల్లో ప్రజాస్వామ్యం, పారదర్శకత పెంచుతున్నారు. విద్యార్థులతో సోదరభావం కలిగిన వ్యక్తి. రాహుల్ గాంధీ నిబద్ధతను మేము గుర్తించాం. ఆయన నాయకత్వం మంచి భవిష్యత్‌ను చూపిస్తుందని మాకు నమ్మకం ఉంది. సమాజానికి మేలు జరుగుతుందని కూడా అనుకుంటున్నాం. అందుకే రాహుల్ గాంధీని మళ్లీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ప్రకటించాలి" అని ఎన్ఎస్‌యూఐ విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

హైదరాబాద్: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనం తీవ్రంగా బలపడిందని వాతావరణ శాఖ పేర్కొంది. తెలంగాణ వ్యాప్తంగా మూడ్రోజుల పాటు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## దాసరి లింగయ్య 17 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన పెరుమాండ్ల గుట్టయ్యా



నెల్లికుదురు సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందినదాసరి లింగయ్య గారి 17 వ వర్ధంతి సందర్భంగా పెరుమాండ్ల గుట్టయ్య వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు గతంలో కమ్యునిస్టు పార్టీలో ఉన్నపుడు కలిసి పేద ప్రజలకోసం పని చేస్తూ నన్ను ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ కుటుంబంతో మమేకమై ఉండేవాడని అతను ప్రమాదవశాత్తు మరణించిన అతని ఆశయాలు మాతోనే ఉన్నాయని పెరుమాండ్ల గుట్టయ్య పలికారు ఈ కార్యక్రమంలో పెద్ద కుమారుడు దాసరి యాకయ్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# భారత్‌లో క్షీణిస్తున్న ప్రజాస్వామ్య క్రమం

ప్రజాస్వామ్య క్రమం పవిత్రత అనేది ప్రజాస్వామ్యానికి చాలా ముఖ్యమైన అంశంగా పరిగణించబడుతుంది. అయితే, గతంలో కొన్ని దశల్లో, ముఖ్యంగా ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశంలో ఈ క్రమానికి కొన్ని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. పార్లమెంట్‌లో విస్తృత మెజారిటీ వున్న ఫలితంగా ప్రభుత్వం దీని గురించి పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోంది. భారీ మెజారిటీలు, పటిష్టమైన ప్రభుత్వాలు వున్నపుడు అధికారంపై దృష్టి కేంద్రీకరించే భారత రాజ్యాంగ ధోరణి గురించి పండితులు, మేధావులు విస్తృతంగా రాశారు. సహకారాత్మక నిర్ణాయక క్రమం, తనిఖీలు, బ్యాలెన్స్‌లు, వ్యక్తిగత ఏకపక్షవాద నిర్వహణ వంటి వాటిని పొందుపరుస్తూ ప్రజాస్వామ్య క్రమం రూపొందించబడింది. ఈ ప్రక్రియ అనుసరించే వివేకం, నిజాయితీ, సమగ్రత, మనం ఆచరించే ప్రజాస్వామ్య నాణ్యత గురించి బలంగా పేర్కొంటాయి. అందువల్ల, ఈ ప్రక్రియ అనేక రంగాల్లో తీవ్ర దాడికి గురవుతుండడం పట్ల తీవ్రంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

తుడిచిపెట్టుకుపోతున్న ప్రభుత్వ జవాబుదారీతనం

ప్రధాని, మంత్రిమండలి లోక్‌సభకు జవాబుదారీగా వుండాలని రాజ్యాంగంలోని 75(3) పేర్కొంటోంది. ఈ విధమైన విభజన ద్వారా చట్టసభకు ప్రభుత్వ జవాబుదారీతనం నిర్ధారించబడింది. ప్రభుత్వం రూపొందించే బిల్లులు చట్టంగా మారడానికి ముందుగా పార్లమెంట్‌లో ఓటింగ్ జరుగుతుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించే, పరిశీలించే వేదికను చట్టసభల సభ్యులకు ఇచ్చేందుకు పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాల సమయం వంటి కొన్ని పద్ధతులు నెలకొల్పారు. రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యసభ రెండో సభగా వుంది. ప్రభుత్వ జవాబుదారీతనాన్ని సాధించేందుకే ఇటువంటి సంక్లిష్ట వ్యవస్థ ఉద్దేశించబడింది. మనవంటి పార్లమెంటరీ వ్యవస్థల్లో ఇటువంటి ప్రత్యేకతలు చాలా వరకు వుండడం సర్వసాధారణం. కానీ, పార్లమెంట్‌లో ఒక పార్టీ ఆధిపత్యంగా వుండడంతో ఈ విభజన అనేది మసకబారుతోంది. సాధించాలనుకొన్న జవాబుదారీతనం దెబ్బతింటోంది. లోక్‌సభలో మెజారిటీ వున్న భారతీయ జనతా పార్టీ లేదా మరే పెద్ద పార్టీ అయినా, ప్రభుత్వంపై పట్టు వున్న పార్టీ ఎలాంటి చెక్‌లను లేదా సమీక్షను గానీ సమర్థవంతంగా అడ్డుకోగలుగుతుంది. ఇందుకు సంబంధించి కీలకమైన, ఇటీవల చోటు చేసుకున్న అంశాన్ని ఉదహరించవచ్చు. అదేమిటంటే, కరోనా మహమ్మారి వచ్చిన తర్వాత 2020లో పార్లమెంట్ మొదటి సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేయడం. ప్రతిపక్ష పార్టీలు వెనుక నుండి నెడుతుండడం, లోక్‌సభలో ప్రభుత్వ చర్యలపై వారి పర్యవేక్షణ ఏదో ఒక రూపంలో వున్నప్పటికీ, మొత్తంగా బలహీనంగా వున్నాయి. ఆశించిన ఫలితం రాలేదు. బహుశా ప్రభుత్వం, చట్టసభల మధ్య ప్రస్తుతమున్న మన సంబంధాలను పున:పరిశీలించుకోవడమనేది ఈ జవాబుదారీతనం అమరికను ఆచరణలో మరింత అర్థవంతంగా చేస్తుంది.

రాజ్యసభ అట్టడుగు పాత్ర

పార్లమెంట్ రెండో సభ అయిన రాజ్యసభ క్రమం తప్పకుండా పార్లమెంటరీ పోరాటాల ఉద్రిక్తతలు, ఘర్షణలకు సాక్షీభూతంగా వుంటుంది. రాజ్యసభ తన సభ్యులను ఎన్నుకునే తీరు కారణంగా, లోక్‌సభలో వున్న మద్దతు లేదా తోడ్పాటు ప్రభుత్వానికి రాజ్యసభలో వుండదు. అంటే, విధానపరమైన విధి విధానాలు అమలయ్యే వేదికగా రాజ్యసభను చూడడం కంటే ప్రభుత్వాన్ని మరింత నిశితంగా పరిశీలించే శక్తి ఆ సభకు వుందని అర్థం. ఇటీవలి కాలంలో చాలా కీలకమైన రెండు ధోరణులు (రాజ్యాంగ ప్రక్రియలో మార్పు, మనీ బిల్లు మార్గాన్ని తరచుగా ఉపయోగిస్తుండడం) రాజ్యసభను, జవాబుదారీతనానికి కీలకమైన సాధనంగా వుండే దాని శక్తి సామర్థ్యాలను బలహీనపరిచాయి. రాష్ట్రాల శాసనసభలు రాజ్యసభ సభ్యులను ఎన్నుకుంటాయి. 2003లో ప్రజా ప్రాతినిధ్య చట్టానికి చేసిన సవరణతో, రాజ్యసభ సభ్యులు, రాజ్యసభలో తాము ప్రాతినిధ్యం వహించే రాష్ట్రానికి చెందినవారిగా వుండాలి. లేదా ఆ రాష్ట్రంలోనే నివసిస్తూ వుండాల్సిన అవసరం తుడిచిపెట్టుకుపోయింది. సభ్యుల వ్యూహాత్మక నియామకాన్ని, వారి నియంత్రణను ఈ సవరణ అనుమతించింది. ప్రాతినిధ్యం, జవాబుదారీతనం వుండే రెండో సభకు వుండాల్సిన లక్ష్యిత ప్రయోజనానికి ఇది విరుద్ధమైంది. గతంలో మనీ బిల్లు అంశాన్ని చాలా కూలకంషంగా చర్చించారు. మనీ బిల్లులకు సంబంధించి చూసినట్లైతే, రాజ్యసభ కన్నా లోక్‌సభకు ఈ బిల్లులను చర్చకు చేపట్టడం, ఆమోదించడంపై మరింత ఎక్కువ నియంత్రణ వుంటుందన్నది ఇక్కడ కీలకమైన ఆలోచన. కానీ మన రాజకీయ పొందిక లోని ఈ అంశాన్ని ప్రస్తుత ప్రభుత్వం క్రమం తప్పకుండా దుర్వినియోగం చేస్తూనే వస్తోంది. రాజ్యసభలో మద్దతు లేకపోయినప్పటికీ సాధారణ బిల్లుల మాదిరిగానే మనీ బిల్లులను కూడా లోక్‌సభలో ఆమోదించేస్తున్నారు. ఇటువంటి చట్టపరమైన విన్యాసాల (రాజ్యాంగపరమైన అవకతవకలు)కు పాల్పడుతున్నందు వల్ల జవాబుదారీతనం, సమీక్ష లేదా పరిశీలన వంటి సెంట్రల్ మెకానిజం కొట్టుకుపోతోంది. ఇటువంటి జవాబుదారీ యంత్రాంగంపైనే పార్లమెంట్ ఉభయ సభలు ఆధారపడి వున్నాయి.

బిల్లుల నిర్వహణ

బిల్లులను ఆమోదించడానికి సంబంధించిన పార్లమెంట్ ప్రక్రియ మరో సమర్థవంతమైన చర్య. ఈ క్రమానికి సంబంధించి రెండు దశలు వుంటాయి. వాటినిక్కడ చర్చిద్దాం. పార్లమెంటరీ కమిటీల సమీక్షా క్రమం, ఓటింగ్ పద్ధతి. బిల్లులను బహిరంగంగా కాకుండా, జనాంతికంగా, సవివరంగా చర్చించే సంస్థలు ఈ పార్లమెంటరీ కమిటీలు. పార్లమెంట్‌లో ఒకోసారి ఇటువంటి సవివరమైన చర్చ సాధ్యం కానపుడు ఈ కమిటీలు చర్చిస్తాయి. ఈ కమిటీల్లో అన్ని పార్టీల సభ్యులు వుంటారు. తరచుగా నిపుణులను కూడా ఇందులో సభ్యులుగా చేరుస్తారు. బిల్లులపై ఇవి ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరిస్తాయి. బిల్లులపై ఈ కమిటీలు ఇచ్చే నివేదికలు సాధారణంగా చూసినట్లైతే చట్టపరమైన క్రమాన్ని మరింత శుద్ధి చేయడంలో సహాయపడతాయి. అంటే ఈ శుద్ధి చేయడంలో నవోయంవడడమునేది విధానపరమైన క్రమంలోనూ, ఆ శాసనంలో పేర్కొనే గణనీయమైన సమాచారం దృష్ట్యా కూడా వుంటుంది. అయితే, ఈ కమిటీల సామర్థ్యం తగ్గుతూ వస్తుండడం నిరాశను, ఆందోళను కలిగిస్తోంది. స్వతంత్ర పరిశోధనా సంస్థ పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ జరిపిన విశ్లేషణ చూస్తే, ఆశించినట్లుగా నిపుణుల చర్చలు లేదా సంప్రదింపులనేవి ఎక్కువగా జరగడం లేదు. పేలవమైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలతో ఈ కమిటీలు నడుస్తున్నాయి. సభ్యులు కూడా అరకొరగా సమావేశాలకు హాజరవుతున్నారు. కమిటీలకు బిల్లులను నివేదించడమనేది తప్పనిసరి కాదు. కానీ



ఆదర్శవంతమైనది. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఈ రేటు బాగా తగ్గింది. ఉదాహరణకు, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యుపిఎ) ప్రభుత్వాలకు చెందిన 14వ, 15వ లోక్‌సభలు వరుసగా 60, 70 శాతం బిల్లులను పార్లమెంటరీ కమిటీలకు నివేదించాయి. ఇందుకు పూర్తి విరుద్ధంగా, నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) మెజారిటీ గల 16వ లోక్‌సభ (2014-2019) కేవలం 27 శాతం బిల్లులను మాత్రమే కమిటీలకు నివేదించింది. గత కొన్నేళ్ళలో అనేక కీలకమైన బిల్లులను స్థాయీ సంఘాలకు నివేదించకుండానే ఆమోదించేశారు. ఆ బిల్లులపై చర్చకు లేదా వాటి ప్రభావం, ఎదురయ్యే పర్యవసానాలు వేటినీ కూడా నిశితంగా పరిశీలించేందుకు అవకాశాన్ని నిరాకరించారు. అంతకంటే దారుణమైన అంశమేమంటే, బిల్లులను పార్లమెంట్‌లో హడావిడిగా ఆమోదించిన తీరు. ఉదాహరణకు, 2020 సెప్టెంబరులో ఆమోదించిన మూడు వివాదాస్పదమైన వ్యవసాయ బిల్లులను అత్యంత గందరగోళ పరిస్థితుల్లో, వాడిగా, వేడిగా వాదోపవాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆమోదించారు. వాటిపైన అస్సలు చర్చే జరగలేదు. ప్రతిపక్షాలకు చెందిన పలువురు సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ వివాదాస్పదమైన రీతిలో, మూజువాణి ఓటుతో ఆమోదించారు. నిరసనగా ప్రతిపక్షం వాకౌట్ చేయడం కూడా మనం చూశాం. ఇటువంటి వైఖరిని సభలోని ఇతర సభ్యులు గౌరవిస్తారని ఎవరైనా భావిస్తారు. కానీ అందుకు బదులుగా, ప్రతిపక్షం లేని సమయాన్ని అవకాశంగా తీసుకుని దాదాపు 15 బిల్లులను ఆమోదించారు. పైగా వీటిని పార్లమెంట్ "ఉత్పాదకతా" సమావేశాలని ప్రభుత్వం చెప్పుకుంది. ఇటీవల ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఇది పునరావృతమైంది. బిల్లులను ఆమోదించడానికి ముందుగా లోక్‌సభ, రాజ్యసభలు ఆ బిల్లులపై సగటున 34, 46 నిముషాలు చర్చించాయి. కేవలం ఒక బిల్లును మాత్రం ఉభయ సభల్లోనూ గంటకు పైగా చర్చించారు. రాజ్యసభలో పూర్తి స్థాయిలో, కనివినీ ఎరుగని రీతిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న సమయంలో బీమా సవరణ బిల్లును ఆమోదించారు. ఇటీవలే, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లాడుతూ, బిల్లులను హడావిడిగా పార్లమెంట్ ఆమోదిస్తున్న తీరుపై బహిరంగంగానే విమర్శించారు. ఈ రీతిలో కార్యకలాపాలు జరుగుతుండడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమం ఇలాగే కొనసాగితే, చట్టబద్ధమైన నిబంధనల్లో అనిశ్చితి, అస్పష్టతలు నెలకొంటాయన్నారు. దీనివల్ల న్యాయ సమీక్ష కోరుతూ కేసులు వెల్లువెత్తుతాయని హెచ్చరించారు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య క్రమం నెమ్మదిగా, నిరంతరంగా క్షీణిస్తోందని చెప్పడానికి ఈ ధోరణులన్నీ కూడా సంకేతాలే. ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో ఇటు ప్రజలు, అటు శాసనకర్తలు ఇద్దరూ అత్యవసరంగా దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం వుంది. ఏది ఏమైనప్పటికీ ప్రజాస్వామ్యయుతమైన, రాజకీయ నిబంధనలనేవి ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి జీవ నాడి వంటివి.

## విద్యార్థులకు ఎల్ఈడి టీవీ లు అందజేత




బాలాపూర్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: మెరుగైన డిజిటల్ విద్య పాఠ్యాంశాలు నేర్చుకోవడానికి ఎల్ఈడి టీవీలు అవసరమని టీ ఎస్ ఎం టి చార్టెడ్ అకౌంటెంట్స్ సీతా రవి ప్రకాష్ అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16 వ డివిజన్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ సమక్షంలో పాస్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టి ఎస్ ఎం టి చార్టెడ్ అకౌంటెన్సీ బేగంపేటకు చెందిన సీతా రవి ప్రకాష్ సొంత ఖర్చులతో ఎల్ఈడి టీవీ లతోపాటు విద్యార్థులకు పెన్నులు, పెన్సిలు, బుక్కులు, అందజేశారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని ఉద్దేశంతో ఎల్ ఈ డి టీవీలు అందించిన దాతలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపి, వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, శ్రీ లయన్ వేణు మాధవ్, హేమంత్, ప్రశాంత్, అభినవ్, సూదీప్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాస్తారోకోనీ విజయ వంతం చేయండి

**ఐక్యవేదిక నాయకులు రేగుంట కేశవ్ రావు**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాపాలన) : సైదాబాద్ లోని చిత్ర ఢిల్లీ పోలీస్ అధికారిని సబియా పై అత్యాచారం చేసి హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించి బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే రాస్తా రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐక్యవేదిక నాయకులు రేగుంట కేశవరావు మాదిగ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉదయం 11 30 గం కు కార్యక్రమం ఉంటుందని కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హన్నాన్, శివ కుమార్, (జర్నలిస్ట్)అబ్దుల్ రెహమాన్, సాగర్, సోజర్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## డి సి పి సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సమ్మేతో బాలాపూర్ గణేష్ ని దర్శించుకున్నారు



బాలాపూర్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బాలాపూర్ గణనాథుని దర్శించుకునే భాగ్యం కల్పించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు. రాచకొండ డిసిపి సన్ ప్రీత్ సింగ్ తో పాటు కుటుంబ సభ్యులందరూ, అదేవిధంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ భాస్కర కుటుంబ సభ్యులందరూ బాలాపూర్ గణేష్ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి గణనాథుని లడ్డు, తీర్థప్రసాదాలు ఇచ్చి శాలువాతో సన్మానించారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



దంతాలపల్లి, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని ప్రింట్ మరియుఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయిబాలాజీ గార్డెన్స్ లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల అందరి సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు చిల్ల నిరంజన్, గౌరవ అధ్యక్షులు కాశయ్య, ప్రధానకార్యదర్శులుగా,, అనపర్తి వీరన్న,రమూర్తి,కోశాధికారి ఎర్రబోయిన మురళి,ఉపధ్యక్షులుగా శ్రీనివాసచారి,రవి, సహాయకార్యదర్శిగా ఎరుకొండ సాయి, సురేందర్ లను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నాయకులు పంత సురేందర్,ఎండి అమీర్,మేకర బోయిన నాగేశ్వర్ మాట్లాడుతూ రిపోర్టర్లు అందరూ ఐక్యమత్యం తో ఉన్నప్పుడు మాత్రమే మన సంఘం అభివృద్ధి జరిగి,మన హక్కుల కోసము పోరాడి సాధించుకోవచ్చు అని అన్నారు..అలాగే నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిజేశారు అలాగే జర్నలిస్ట్ల సమస్యలపై నిరంతరం పోరాడుతు,కలం కార్మికులందరికి న్యాయం చేకూరేలా చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో,పంతం విజయేందర్, ,వెంకన్న, రమేష్, కరుణాకర్ ,ప,మధు,లక్ష్మణ్,వీరేశ్,ఉపేందర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ధారూర్ మండల పరిధిలో భారీ వర్షాలతో రాకపోకలు స్థంభించాయి: ములుగు ఎమ్మెల్యే సీతక్క



వికారాబాద్ బ్యూరో 12 సెప్టెంబర్ ప్రజాపాలన : నాసిరకమైన రోడ్ల నిర్మాణం కారణంగానే భారీ వర్షాలతో రోడ్లు తెగిపోయాయని ములుగు ఎమ్మెల్యే సీతక్క విమర్శించారు. ఆదివారం ధారూర్ మండల కేంద్రంలోని తాండూర్ వికారాబాద్ మధ్య గల ప్రధాన రహదారిలో ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పోరాట దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పరిగి మాజీ ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి, వికారాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, ఎంపిపిళకామిడి చంద్రకళలు హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. భారీ వర్షాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురైనా ప్రజా ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరించడం శోచనీయమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖశాంతులతో బతికారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిందంటే కేవలం సోనియా గాంధీ పుణ్యమేనని స్పష్టం చేశారు. వికారాబాద్ నియోజకవర్గం ధారూర్ మండల పరిధిలోని పలు రహదారులు వరద ఉధృతికి తెగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాగులకు సమీపంలో ఉన్న గ్రామ ప్రజలు తమ గమ్య స్థానాలకు చేరే క్రమంలో వరద వాగుదాటే ప్రయత్నం చేశారని వివరించారు. వాగుదాటే క్రమంలో వరద ఉధృతికి కొట్టుకొనిపోయి మృతి చెందారని విచారం వ్యక్తం చేశారు. రహదారుల నిర్మాణం సక్రమంగా జరిగి ఉంటే ఈ దుర్భర పరిస్థితి వచ్చేది కాదని ఎత్తిచూపారు. ఈ కార్యక్రమంలో ధారూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు, నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమల మందులు ఫాగింగ్



బోనకల్లు సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో ఈరోజు సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ ఆధ్వర్యంలో దోమల మందులు ఫాగింగ్ చేయించడం జరిగింది. అనంతరం సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో ఎవరి ఇళ్లలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం లో గ్రామ ప్రజల బాధ్యత కూడా అవసరమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ, పంచాయతీ సెక్రెటరీ తాళ్లూరు గోపి మరియు మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రారంభం



బోనకల్లు సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని చిరునోముల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, తామ్ర పత్రం గ్రహీత రావెళ్ల జానకిరామయ్య స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రారంభించారు. రామాంజనేయులు మాట్లాడుతూ నైజాం కాలంలో తెలంగాణలో రజాకార్ల దాష్టికం, భూమి కోసం, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాడిన తీరుపై ఆయన మాట్లాడారు. సాయుధ తెలంగాణ పోరాట స్ఫూర్తిగా ప్రజలు, కమ్యూనిస్టులు ఏకమై సాగి హక్కులను సాధించుకోవాలని ఈ సందర్భంగా రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఉద్యమ కేంద్రమైన గోవిందాపురం (ఎల్) గ్రామంలో సెప్టెంబర్ 16న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను స్ఫూర్తితో నిర్వహిస్తున్న మహాసభను జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సీపీఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మాతంగి శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ అమర్నాథ్, ఆకెన పవన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి



బోనకల్ సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ సింగరేణి కాలనీ లో ఆరేళ్ళ చిన్నారి చైత్ర ను హత్యాచారం చేసి మృతికి కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలి అంటూ బోనకల్ మండలం రావినూతల గ్రామం పడమర తండాలో బాలికల సంఘం మరియు ఐద్వా సంఘం ఆధ్వర్యంలో ఆరేళ్ళ చిన్నారి చైత్రను హత్యాచారం చేసి చిన్నారి మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని మరియు వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, బాలికల, మహిళల రక్షణ కై ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని రావినూతల గ్రామంలో ఆదివారం నాడు బాలికల సంఘం మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు గుగులోతు శారద, భానోత్ స్వప్న, బాలికల సంఘం నాయకురాలు గుగులోతు సంగీత, హాసిని, వేదశ్రీ, బానోతు యోగిత, శ్రావ్య, పల్లవి, శశిర, హాసిని, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాంకేతిక నిపుణుడిగా బనిగండ్లపాడు వాసి కూరపాటి రాజశేఖర్



ఎర్రుపాలెం సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: బనిగండ్లపాడు కు చెందిన కూరపాటి రాజశేఖర్ హైదరాబాదులోని సి ఆర్ పి ఎఫ్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడానికి సాంకేతిక నిపుణుడిగా ఎన్నికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ డి. అవర్ణ తెలిపారు. విద్యార్థులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతూ నే తాను కూడా జాతీయ స్థాయి అథ్లెటిక్స్ కు, ఎంపికవడం లో చాలా సంతోషంగా ఉందని కూరపాటి రాజశేఖర్ చెప్పారు. బనిగండ్లపాడు గ్రామానికి విచ్చేసిన కూరపాటి రాజశేఖర్ ను బనిగండ్లపాడు గ్రామ ప్రజలు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు

## 16 వ డివిజన్ లో టిఆర్ఎస్ పార్టీ కమిటీ ఎన్నిక





బాలాపూర్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు%ఢ%ఇంచార్జి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీని 16 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సబితమ్మ ఆదేశాల మేరకు నా డివిజన్లో పార్టీ కార్యకర్తలతో పాటు క్రియాశీల నాయకులు హాజరై, ప్రతి ఒక్కరు ఆమోదం తెలిపిన తర్వాత డివిజన్ టిఆర్ఎస్ కమిటీ లిస్టు ను కార్పొరేషన్ ఇంచార్జి ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి కి అందజేశానని ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినం పాటించాలి

**బెల్లంపల్లి పట్టణ బిజెపి అధ్యక్షుడు కోడి రమేష్**



బెల్లంపల్లి సెప్టెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని పాటించాలని బెల్లంపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కోడి రమేష్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విమోచన దినం సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మలిదశ ఉద్యమం లో అధికారంలోకి రాగానే విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే దాట వేశారని అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే నిర్మల్ లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వస్తున్న సందర్భంగా నిర్మల్ లో జరగబోయే సభకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్, భాజపా సీనియర్ నాయకులు రేవెల్లి రాజలింగు, జీదుల రాములు, తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన

## సంపాదకీయం

సోమవారం 13, సెప్టెంబరు 2021

# భాషానిష్ఠ లేని తెలుగు ఛానళ్లు

తెలుగు టీవీ ఛానళ్లు 60కి పైగా ఉన్నాయి. వీటిలో సగానికిపైగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. కొన్ని ఛానళ్ళు తెలుగు వార్తలను తెలుగులోనే ప్రసారం చేసే ప్రయత్నం చేస్తున్నాయి. అంటే నూటికి తొంభై ఐదుకి పైగా తెలుగుమాటలతోనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రజలు పూర్తిగా అలవాటుపడిన కమిటీ, బోర్డు వంటి ఇంగ్లీషు పదాలను వార్తల్లో రెండు మూడు దశాబ్దాలకు పైబడి వినియోగిస్తున్నా అందరికీ అర్థమైన ఇంగ్లీషు పదాలవి. బస్సు, రైలు, కరెంటు, బల్బు, రేడియో, టీవి, సైకిల్ వంటివి దేశీకరణం చెందిన ఇంగ్లీషు పదాలు. దేశీకరణం చెందినవి అంటే అర్ధశతాబ్దం పైగా తెలుగులో వాడుకలో ఉండి పూర్తిగా తెలుగుగా మారిన పదాలని అర్థం. ఇలాంటివి ఏ అన్యదేశ్యభాషా పదాలు అయినా ఫర్వాలేదు. తెలుగు వార్తల్లో ఈ రెండు రకాలకు చెందిన పదాలు ఐదుశాతం వాడి మిగతా 95 శాతం తెలుగు వాడాలనే పట్టుదలతో వార్తలను ప్రసారం చేసే ఛానళ్లు ఉన్నాయి. కొత్తగా వస్తున్న ఇంగ్లీషు పదాలను, కొంత శ్రద్ధపెట్టి తెలుగులోనికి అనువదించి వార్తలలో వాడదాం అనే ధోరణిలో పనిచేస్తున్న ఛానళ్లు ఉన్నాయి. అలాకాక తెలుగులోకి అనువాదం చేయకపోయినా ఫర్వాలేదు వాటిని పూర్తిగా అలాగే వాడేద్దాం అని ఏమాత్రం శ్రద్ధ పెట్టకుండా లేదా అనువాదం చేయాలనే ఆలోచన లేకుండా వార్తలను ప్రసారం చేసే ఛానళ్లూ ఉన్నాయి. ఇక ఇంతకన్నా ఘోరంగా పనిచేస్తున్న తెలుగు వార్తాఛానళు కూడ కనిపిస్తున్నాయి. వార్తలు చదివే యాంకర్లు మహిళలు, పురుషులు అనే భేదం లేకుండా అధికంగా నటించడం, చేతులు తిప్పుకుంటూ తాము ఆ వార్తని ఏదో అనుభవిస్తున్నట్లుగా చెప్పడం రివాజుగా మారింది. జరిగిన ఘోరాన్ని కానీ విషాదాన్ని కానీ ఒకింత స్వరం తగ్గించి చెబితే సరిపోతుంది. ఏ భావం లేకుండా పొడిగాను చెప్పవచ్చు. లేదా కొంచెం బాధ గొంతులో తెలిసీ తెలియనట్లుగాను చెప్పవచ్చు. తాము వార్తను అందిస్తున్నామే కానీ ఆ విషయం గురించి తమకు ఏ విధమైన భావం లేదనే ధోరణిలోనూ చెప్పవచ్చు. అలా కాకుండా వార్తలు వినే ప్రజల్లో రక్తపోటు పెరిగే స్థాయిలో దారుణం జరిగింది, ఘోరం జరిగిందని నటిస్తూ, వీక్షకులకు మరింత బాధను, ఆందోళనను బట్వాడా చేసే రీతిలో చెప్పడం కొన్ని ఛానళ్లకు నిత్యధోరణిగా మారింది. ఇదంతా ఎందుకు? వార్తని వార్తలాగా అందించలేరా? వార్తల్ని అలా చెబితేనే తమ ఛానల్‌కు వీక్షకులు పెరుగుతారని, లేకుంటే పెరగరనే భ్రమ ఆ ఛానళ్ల యాజమాన్యాలకు ఏమైనా ఉందా? ఇక భాష విషయానికి వస్తే పైన చెప్పిన దాన్ని కొంత పొడిగించి చెప్పాలి. తెలుగు వార్తలలో 'వెల్‌కమ్ టు న్యూస్' అని మొదలుపెట్టి వాక్యాలలో విచ్చలవిడిగా ఇంగ్లీషు పదాలు వినియోగిస్తూ, మధ్యలో 'ఒక షార్ట్ బ్రేక్ తీసుకుందాం' అని ఒక ముక్తాయింపు ఇచ్చి, తర్వాత 'వెల్‌కమ్ బ్యాక్' అని పిలిచి తర్వాతి కార్యక్రమం కోసం 'స్టేట్యూన్డ్' అని ముగింపు పలుకుతున్నారు ఈ యాంకరీమణులు. వార్తల్ని ఎలా చదవమని రాసిస్తే అలా చదువుతున్నారా లేక ఈ యాంకర్లు తమ ఇంగ్లీషు పాండిత్యాన్ని ప్రజల మీదికి వదులుతున్నారా అనేది కూడా అర్థం కావడం లేదు. వాళ్లు తెలుగువారి కోసం తెలుగులో వార్తలు చెబుతున్నారు. ఈ ఇంగ్లీషు పాండిత్యం ఎందుకు, 'చిన్న విరామం' అని అనలేరా, 'తిరిగి వార్తల లోనికి' అని చెప్పలేరా? 'చూస్తూనే ఉండండి' అని చెప్పడానికి బదులు స్టేట్యూన్డ్ అని అనడం ఎందుకు? ఎందుకీ ఇంగ్లీషు వెర్రి? వారు తెలుగువారికి ఏం చెప్పదలచుకున్నారు? తెలుగుని ఇలా ఇంగ్లీషు పదాలమయం చేసి మాట్లాడడం నేటి ఫ్యాషన్ అని చెప్పదలచుకున్నారా? తెలుగు వార్తలలో తెలుగు భాషలో ఈ పనికిమాలిన పోకడలు ఈ సంకరభాష ఎందుకు? తెలుగును పూర్తిగా భ్రష్టు పట్టించడానికి కంకణం కట్టుకున్నాయా ఈ ఛానళ్లు? మరొక విషయం. వార్తలు రాసేవారికి ఏదో ప్రౌఢమైన భాష వాడాలని లేదా తెలుగు పాండిత్యాన్ని ప్రదర్శించాలని మోజు ఉండి కొన్ని పదాలకు అర్థం తెలియకపోయినా గంభీరంగా, బరువుగా ఉన్నాయని వాడేయటం ఈ మధ్య అలవాటైంది. ఒక విషయానికి ఉన్న పర్యాయపదాలన్నిటినీ మోజుపడి వాడుతున్నారు. గులాబీదళపతి, కమలనాథులు లాంటి కొత్తపదాల సృష్టి మీడియావారు చేసినవే. ఫర్వాలేదు రాసేవారికి తెలివిడి ఉంది అని భావించడానికి ఇవి ఉపయోగపడతాయి. కానీ కొత్తపదాల మోజులోపడి అర్థాలు తెలియని వాటిని ప్రయోగించి నెత్తిమీద కొరివితో గోక్కున్నట్లు గోక్కుంటున్నారు. ఒకసారి భద్రాచలంలో శ్రీరామనవమికి సంబంధించిన వార్తలు చెబుతూ 'భార్గవరాముడి కళ్యాణానికి భారీగా తరలివచ్చిన జనం' అని చెప్పిందో యాంకరీమణి. భారీగా అనే పదానికి ప్రాస కోసం భార్గవరాముడిని తెచ్చారు! భార్గవరాముడు అంటే రాముడు కాదని, పరశురాముడని తెలియదు. ఇలా తెలియని వాటిని వాడడం ఎందుకు? దాదాపు పది సంవత్సరాల క్రితం పరిశోధనరీత్యా పల్లెలకు పోయినప్పుడు అక్కడ కేవలం నాలుగైదు శాతమే ఇంగ్లీషు పదాలు వినిపించేవి. అవీ దేశీకరణం చెందిన పదాలే అయిఉండేవి. ఇటీవలి కాలంలో కూడా తెలుగు జిల్లాలలోని 112 గ్రామాలలో క్షేత్రపరిశోధన చేశాను. ఇప్పుడు ఇంగ్లీషు పదాల వినియోగం విపరీతంగా పెరిగింది. చదువు రానివారు, 70, 80 సంవత్సరాల వయస్సు ఉన్నవారి మాటల్లో కూడా తెలుగులో ఇంగ్లీషు పదాల వినియోగం బాగా పెరిగింది. అలాంటివి కనీసం 20 శాతం పదాలు ఉంటున్నాయి. దీనికి కారణం ఇంగ్లీషు పదాలను పల్లెలకు బట్వాడా చేసే శక్తులు. ఇలా ప్రజల లోనికి భాషను చొప్పించే రెండు ప్రధానమైన మార్గాలు లేదా ప్రధానమైన వనరులు ఉన్నాయి. ఒకటి- టీవీ ఛానళ్లటీ రెండు- వార్తాపత్రికలు. రేడియో పాత్ర బాగా తగ్గిపోయింది. ఒకప్పుడు పల్లెలో ఒక పెద్ద ఇంట్లో టీవీ ఉంటే, ఇంటి ముందు పందిట్లో దాన్ని పెడితే పది ఇండ్లవారు వచ్చి చూచేవారు. కానీ నేడు టీవీ లేని ఇల్లు ఉండదు. తింటానికి తిండి, ఉండడానికి ఇల్లు లాగా చూడడానికి టీవీ వచ్చి చేరింది. టీవీ భాష ప్రభావం ప్రజలమీద చాలా ఉంది. ఈ కారణంగా టీవీ ఛానళ్ళకు భాష పట్ల చాలా బాధ్యత ఉంది. పైన చెప్పిన రీతిలో అర్ధ ఇంగ్లీషు భాషని ప్రజల మీదికి వదిలితే తల్లిభాష ప్రమాదంలో పడుతుంది. తెలుగువార్తలను తెలుగులాగా చెప్పే బాధ్యత టీవీ ఛానళ్ల పైన ఉంది. అవి కేవలం వార్తల్నే కాకుండా ఇంకా చాలా విషయాలను, చాలా ప్రదర్శనలను ప్రజలకు అందిస్తున్నాయి. వాటి ప్రభావం ప్రజలమీద చాలా ఎక్కువగానే ఉంది. సినిమా ప్రక్రియ టీవీ ద్వారా ఇంటిప్రక్రియ అయింది. అందువల్ల సినిమా కూడా ఈ బాధ్యతను తీసుకోవాలి. బీబీసీ యాంకర్లు వార్తలను ఎలా, ఎంత సాదాసీదాగా అందిస్తున్నారో మన యాంకర్లు చూచి నేర్చుకోవాలి. ఆ ఛానెల్‌లో సులభమైన ఇంగ్లీషు ఉంటుంది. ఓవర్ యాక్షన్ చేయడం కానీ నాటకీయంగా వార్తలను చదవడం కానీ ఉండదు. అమిత అందంగా కనిపించాలనే ప్రయత్నం ఉండదు. వారు దైనందిన దుస్తులలో ఉంటారు. వార్తను పొడిపొడిగా సాదాగా అందిస్తారు. తెలుగు వార్తాఛానళ్లలో కొన్ని బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాయి. కొన్ని ఛానళ్లు పైన చెప్పిన రీతిలో అర్ధఇంగ్లీషు సంకరభాషను వినియోగించి తెలుగుభాష పట్ల బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నాయి. అవి తమ ధోరణి మార్చుకోవాలి. అలాకాకుండా అదే ధోరణిని ఆ ఛానళ్లు కొనసాగిస్తే త్వరలో భాషోద్యమసంఘాల వారు వాటి కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేయవలసి ఉంటుంది.

# ప్రజాస్వామ్యానికి ముప్పు

త్రిపుర రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం కార్యాలయాలపై బిజెపి అరాచక మూకలు దాడులకు పాల్పడడం, వాహనాలకు నిప్పు పెట్టడం అత్యంత హేయమైన చర్య. దేశర్ కథ, ప్రతివాది కలమ్ దిన పత్రికలు, పిఎన్-24 న్యూస్ ఛానెల్ కార్యాలయాల పైన, అనేకమంది జర్నలిస్టులపై సైతం దాడికి తెగబడడం దారుణం. సిపిఎం నేతల ఇళ్లపై దాడులు చేసి విధ్వంసం గావించడం, వారిని వారి కుటుంబ సభ్యులను బెదిరించడం వంటి చర్యలతో భయానక పరిస్థితి సృష్టించారు. అన్ని జిల్లాల్లో ఒకే రోజున పథకం ప్రకారమే దాడులకు పాల్పడ్డారు. రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీపై, మీడియా పైన అధికార పార్టీ ఇంత దుర్మార్గమైన దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారింది. బిజెపి మూకలు పేట్రేగిపోతుంటే పోలీసులు, పారా మిలటరీ బలగాలు ప్రేక్షక పాత్ర వహించడం గర్హనీయం. సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యాలయం వద్ద పహారా కాస్తున్న సిఆర్‌పి దళాలను దాడులు జరగడానికి గంట ముందు ఉపసంహరించారు. ఈ దాడులు, ఎడతెగని విధ్వంసకాండ ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం, భాగస్వామ్యంతోనే జరిగాయని స్పష్టమవుతోంది.

అరాచక శక్తుల దాడిలో త్రిపుర రాష్ట్ర మొదటి గిరిజన ముఖ్యమంత్రి, ప్రజల ప్రియతమ నాయకుడైన దశరథ్ దేవ్ విగ్రహం కూడా దెబ్బతింది. ఆ సరిహద్దు రాష్ట్రంలో గిరిజన, గిరిజనేతర ప్రజల మధ్య సఖ్యత కోసం అహరహం కృషి చేసిన నేత దశరథ్ దేవ్. ఇటు త్రిపుర మహారాజు దోపిడీ, దౌర్జన్యాలకు, అటు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి సాగిన పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన ఆ మహానాయకుని విగ్రహానికి అపచారం చేయడమంటే ఈ మూకలు ఏం కోరుకుంటున్నాయో, ఏ శక్తుల కొమ్ము కాస్తున్నాయో స్పష్టమే !

ఏదైనా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఘోరంగా దిగజారితే కేంద్ర హోం శాఖ జోక్యం చేసుకొని చక్కదిద్దాలి. ప్రజలు, రాజకీయ పార్టీలు తమ తమ కార్యకలాపాలను శాంతియుతంగా నిరాటంకంగా కొనసాగించుకునేలా చర్యలు చేపట్టాలి. కాని కేంద్ర హోం మంత్రి ప్రియ శిష్యుడే త్రిపుర ముఖ్యమంత్రిగా ఈ దారుణాలకు బాధ్యుడైనపుడు అది జరుగుతుందా అన్నది సందేహం ఎవరికైనా కలుగుతుంది. సున్నితమైన సరిహద్దు రాష్ట్రంలో పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రధానమంత్రి జోక్యం చేసుకోవడం అవసరం. అయితే ఈ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం నెరవేరుస్తుందా అన్నది సందేహమే !

కోవిడ్ కట్టడికి తగు చర్యలు తీసుకోవాలని, బాధితులను ఆదుకోవాలని, ఇతర ప్రజాసమస్యల పరిష్కారం కోరుతూ ఇటీవల సిపిఎం నిర్వహించిన ర్యాలీకి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో సహించలేని బిజెపి ఒక పథకం ప్రకారం దాడులకు తెగబడిందన్నది నిర్వివాదాంశం. త్రిపురలో ప్రధాన ప్రతిపక్షంగా వున్న పార్టీని ఏదో ఒక రకంగా బెదిరించి, నోరు మూయించాలని బిజెపి చూస్తోంది కాని ఇటువంటి దాడులకు తాము బెదిరేది లేదని కమ్యూనిస్టులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి తీవ్ర హాని కలిగించే ఇలాంటి దాడులను అన్ని రాజకీయ పార్టీలు, సకల ప్రజాతంత్ర శక్తులూ ఖండించాలి. ఇది కేవలం త్రిపురకు మాత్రమే పరిమితం కాదు. యావద్దేశానికీ పాకే ప్రమాదముంది. ఉత్తరాన కాశ్మీర్ ప్రజలపై ఏడాది కాలంగా కేంద్ర ప్రభుత్వం నిర్బంధ కాండను కొనసాగిస్తోంది. రైతు ఉద్యమం దాదాపు పది నెలలుగా అత్యంత శాంతియుతంగా సాగుతుంటే వారి మీద పోలీసుల హింసను ప్రేరేపించింది. దేశంలో వివిధ ప్రాంతాల్లో గో గూండాల దాడులు అధికార పక్షం ప్రోత్సాహంతోనే సాగుతున్నాయి. ఇప్పుడు ఈశాన్య ప్రాంతానికీ ఈ నయా ఫాసిస్టు దమనకాండ విస్తరిస్తోంది. ప్రజల దైనందిన సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం బయటపడుతున్నకొద్దీ దాన్ని కప్పిపుచ్చుకుంటూ ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించే ఈ తరహా కుట్రలకు బిజెపి తెగబడుతోంది. ఈ దౌర్జన్యపూరిత విధానాలను ప్రతిఘటించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా పురోగామి శక్తులంతా కదలాల్సిన సమయం వచ్చింది.

# చదువే... చైతన్యం !

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

చదువు ఒక వరం
చదువు ఒక చైతన్యం

చదువు ఒక స్ఫూర్తి
చదువు ఒక శక్తి

చదువు ఒక విజ్ఞానం
చదువు ఒక వికాసం

చదువు ఒక శుభోదయం
చదువు ఒక మహోదయం

చదువు ఒక చరిత్ర
చదువు ఒక విశ్వం

చదువు ఒక నవోదయం
చదువు ఒక మార్గదర్శకం

చదువు ఒక అనంతం
చదువు ఒక అపురూపం

చదువు ప్రగతికి సోపానం
చదువు జగతికి ఆధారం

# 'సామాన్యులపై ప్రభావం ఏమిటో చెప్పడం లేదు'



విలువైన ఆస్తులను మానిటైజ్ చేస్తే దాని పర్యవసానాలు ఏవిధంగా వుండబోతున్నాయో సామాన్య ప్రజానీకానికి తెలియజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. వీటిని ప్రైవేటు రంగానికి అప్పజెప్తే వాళ్ళ వీటిని తమ లాభాల కోసం నడుపుతారే తప్ప ప్రజల ప్రయోజనాల కోసం కాదు. అంటే వీటి చార్జీలు గణనీయంగా పెరుగుతాయి. ఈ ఆస్తులను నిర్మించడం కోసం గతంలో ప్రజలు పన్నుల రూపంలో అదనపు భారం మోశారు. ఇకముందు ప్రైవేటు వ్యక్తుల లాభాల కోసం మరోసారి అదనపు భారాన్ని మోయవలసి వస్తుంది. మానిటైజేషన్ అనే పదాన్ని వాడడం ప్రభుత్వానికి ఇదేమీ మొదటిసారి కాదు. గతంలో ఎయిర్ ఇండియా, తదితర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులను ఉపసంహరించే ప్రతిపాదనలను చేసినప్పుడు కూడా ఈ పదాన్ని ఉపయోగించారు. అందుచేత ఆస్తుల మానిటైజేషన్ అంటే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడానికి పెట్టిన మరో పేరు మాత్రమే. "పని చేస్తున్న" (పెర్‌ఫార్మింగ్) ఆస్తులను బదలాయించడం ద్వారా "నిరర్థకంగా" (ఐడిల్) వున్న పెట్టుబడిని విడుదల చేసి ఇతర ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించి "అదనపు ప్రయోజనాలను పొందుతాం" - ఇది నీతి ఆయోగ్ నివేదిక మానిటైజేషన్ గురించి ఇచ్చిన వివరణ.

ఇక్కడ మొదటి సందేహం : పని చేస్తున్న ఆస్తులైతే నిరర్థకంగా ఎలా ఉంటాయి? ఒకవేళ నిరర్థకంగా ఉంటే పని చేస్తున్నట్టు ఎలా ఔతుంది? ఈ రెండింట్లో ఏదో ఒకటే సాధ్యం.

రెండు పరస్పర విరుద్ధమైన పదాలను- "పని చేస్తున్న", "నిరర్థక" ఒకే వాక్యంలో కలిపి చెప్పడం తప్పుదోవ పట్టించడం కాదా?

రెండో సందేహం : ఈ "అదనపు ప్రయోజనాలు" సామాన్య ప్రజలకు అందుతాయని ఆశించగలమా?

మూడవది : ఇలా టాక్స్ పేయర్ల సొమ్ముతో సమకూరిన ఆస్తులను ప్రైవేటువారికి అప్పజెప్పే బదులు ఇతర మార్గాల ద్వారా వనరులను సమీకరించడం సాధ్యం కాదా ?

మానిటైజేషన్ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం గుర్తించిన "పని చేస్తున్న" ఆస్తులలో 26,700 కి.మీ. జాతీయ రహదారులు, 400 రైల్వే స్టేషన్లు, 90 పాసింజర్ రైళ్ళు, డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే తో సహా నాలుగు పర్వత ప్రాంత రైల్వేలు ఉన్నాయి. ఇవిగాక ప్రభుత్వ రంగంలోని టెలికాం, విద్యుత్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, పెట్రోలియం, పెట్రో ఉత్పత్తులు, సహజవాయువు పైప్ లైన్లు ఉన్నాయి. ఇటువంటి అత్యంత విలువైన జాతి సంపదను ఆ జాబితాలో చేర్చకుంటే ప్రైవేటు కార్పొరేట్లు మానిటైజేషన్ వైపు కన్నెత్తి కూడా చూడరు.

ఇవన్నీ "నిరర్థక ఆస్తులు" కానే కావు.

ఇటువంటి విలువైన ఆస్తులను మానిటైజ్ చేస్తే దాని పర్యవసానాలు ఏవిధంగా వుండబోతున్నాయో సామాన్య ప్రజానీకానికి తెలియజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా చెల్లిస్తున్న పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంతోనే ఈ ఆస్తులను ప్రభుత్వం సమకూర్చింది. వీటి నిర్వహణలో ప్రజల ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఇక ఇంతవరకూ వీటిని ప్రభుత్వం నిర్వహించింది గనుక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని వీటిని నిర్వహించింది. అందుకే వీటి ద్వారా వసూలు చేసే చార్జీలు ప్రజలకు అందుబాటులో వుండేటట్లున్నాయి. ఇక ముందు వీటిని ప్రైవేటు రంగానికి అప్పజెప్తే వాళ్ళు వీటిని తమ లాభాల కోసం నడుపుతారే తప్ప ప్రజల ప్రయోజనాల కోసం కాదు. అంటే వీటి చార్జీలు గణనీయంగా పెరుగుతాయి. ఈ ఆస్తులను నిర్మించడం కోసం గతంలో ప్రజలు పన్నుల రూపంలో అదనపు భారం మోశారు. ఇకముందు ప్రైవేటు వ్యక్తుల లాభాల కోసం మరోసారి అదనపు భారాన్ని మోయవలసి వస్తుంది. ఒకసారి ప్రైవేటు పరం అయ్యాక వీటి ధరలను నియంత్రించే అధికారాన్ని ప్రభుత్వం కోల్పోతుంది. అలా కాకుండా వీటి ధరలను ప్రభుత్వం అప్పుడు కూడా నియంత్రించాలనుకుంటే ఆ మేరకు ప్రభుత్వమే ఆ కంపెనీలకు సబ్సిడీ రూపంలో ముట్టజెప్పవలసి వుంటుంది.

ఢిల్లీ అనుభవం ఏమిటి ?

దేశ రాజధాని ఢిల్లీ లో విద్యుత్ పంపిణీని గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రైవేటీకరించారు. ఆ తర్వాత పెరిగిన విద్యుత్ చార్జీలు పేదలే కాకుండా మధ్య తరగతి సైతం మోయలేనంతగా గుదిబండగా మారాయి. అప్పుడు ప్రజలకు చౌకగా విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి ఆమ్ ఆద్మీ పార్టీ అధికారం లోకి వచ్చింది. విద్యుత్ చార్జీలను తగ్గించింది. ఆ తగ్గించిన మేరకు ప్రైవేటు విద్యుత పంపిణీ సంస్థలకు సబ్సిడీ ఇస్తోంది. ఆ సబ్సిడీని ప్రజల నుండి వసూలు చేసిన పన్నుల ద్వారా చెల్లిస్తోంది. ఢిల్లీ ప్రజలు పెరిగిన విద్యుత్ చార్జీల రూపంలోనో, కాకుంటే అదనపు పన్నుల రూపంలోనో భారాం అదనంగా మోయక తప్పడం లేదు. ప్రైవేటు కంపెనీలు మాత్రం దర్జాగా లాభాలు పోగేసుకుంటున్నాయి.

ఆదాయం సమకూర్చుకునే మార్గాలు వేరే లేవా ?

మన దేశ జిడిపి కి, వసూలు చేసే పన్నులకు మధ్య నిష్పత్తి 2019-20 లో 17.4 శాతంగా ఉంది. ఇది ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే చాలా తక్కువ. అందుచేత అదనంగా సంపన్నుల మీద పన్ను పెంచవచ్చు. అంతే కాదు, ఈ ప్రైవేటు కంపెనీలు ఎగవేస్తున్న పన్నుల మాటేమిటి ? కంపెనీలకు వస్తున్న లాభాలను, అవి చెల్లిస్తున్న పన్నులను ప్రభుత్వం ప్రచురిస్తున్న గణాంకాల ద్వారా తెలుసుకోవచ్చు. 2005-2006 లో 40 శాతం ప్రైవేటు కంపెనీలు తమకు ఎటువంటి లాభాలూ రాలేదని ప్రకటించాయి. అదే 2018-19 నాటికి ఏకంగా 51 శాతం కంపెనీలు తమకు ఏ లాభాలూ రావడం లేదని ప్రకటించాయి. ఒక కోటి రూ., లేదా అంతకన్నా తక్కువ లాభాలు వచ్చే కంపెనీల శాతం 2005-2006లో 55గా ఉంది. అది కాస్తా 2018-19 నాటికి 43 శాతానికి పడిపోయింది. అంటే దేశంలోని బడా ప్రైవేటు కంపెనీలు చట్టాలలోని లొసుగులను ఉపయోగించుకుని తక్కువ లాభాలను చూపిస్తూ పన్నులు చెల్లించకుండా తప్పించుకుంటున్నాయి. ప్రభుత్వం పక్కాగా చట్టాలను రూపొందించి పన్నులను వసూలు చేస్తే అదనపు ఆదాయం సమకూరుతుంది. ఎందుకు ఆ పని చేయలేకపోతున్నారు ?

అంతే కాదు, ప్రభుత్వ రంగ సంస్థల అసమర్ధత గురించి నీతి ఆయోగ్ పదే పదే మాట్లాడుతూ వుంటుంది. కాని వాస్తవం వేరు. బడా ప్రైవేటు కంపెనీల్లో నష్టాల్లో నడుస్తున్నవి 51 శాతం. అదే ప్రభుత్వ రంగ సంస్థల్లో నష్టాల్లో నడుస్తున్నవి 28 శాతం. ఎవరి సామర్ధ్యం ఎక్కువ? ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తే పెరిగేవి లాభాలా? లేక నష్టాలా? ఈ మాత్రం ఆలోచించలేకపోతోందా ఈ ప్రభుత్వం?



# అన్నదాన కార్యక్రమం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో 12వ వార్డులో బీరప్ప దేవాలయ ఆవరణలోని వినాయకుని మండపం వద్ద ఉన్ని నరహరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వార్డు కౌన్సిలర్ ఆకుల మమత నందు మరియు జనిగే మహేష్ ,కాసోజు శ్రీనివాస్ చారి,ఉన్ని నర్సింగ్ రావు ,కాలె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెరాస 12వ వార్డు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక... కౌన్సిలర్ నెల్లి లతా రమేష్



బెల్లంపల్లి సెప్టెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి : బెల్లంపల్లి పట్టణం 12వ వార్డు తెరాస వార్డ్ కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ తెలిపారు.ఆదివారం నాడు వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన వార్డు పరిధిలోని కాల్టెక్స్ ఏరియాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు.అధ్యక్షులుగా నెల్లి సమ్మయ్య, మహిళ అధ్యక్షురాలిగా శివారపు ఈశ్వరమ్మ ,యూత్ అధ్యక్షులుగా దార హరికృష్ణ , మైనారిటీ అధ్యక్షులుగా హబీబ్ ఖాన్ , బీసీ సెల్ అధ్యక్షులుగా పేరాల రాజమల్లులను ఎన్నుకోవడం జరిగిందని ఆమె తెలిపారు , ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం కళ్యాణి భీమా గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ ,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు బొడ్డు నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు, తెరాస పార్టీ నాయకులు నెల్లి రమేష్,తుమ్మ శ్రీనివాస్,ఖమర్ పాషా,మాధవరావు,వేల్పుల రాజేందర్,నాగారపు రామన్న, బల్లికొండ సత్తయ్య, మరియు పెద్దఎత్తున వార్డు మహిళలు,వార్డు యువకులు పాల్గొన్నారు.

# అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

**సేవాలాల్ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి రాము నాయక్**



బెల్లంపల్లి సెప్టెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి: హైదరాబాదులోని సైదాబాద్ సింగరేణి కాలనీలో అత్యాచారానికి గురై మృతి చెందిన ఆరు సంవత్సరాల గిరిజన బిడ్డ చైత్రను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని వెంటనే ఎన్కౌంటర్ చేయాలని సేవాలాల్ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి రాము నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు బెల్లంపల్లిలో ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ. అభం శుభం తెలియని అమాయక గిరిజన చిన్నారి చైత్రను హత్య చేయడం అమానుషమని, నిందితున్ని కఠినంగా శిక్షించి నప్పుడే బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరుగుతుం దన్నారు."దిశ" కేసులో జరిగిన న్యాయమే చిన్నారి చైత్ర విషయంలో జరగాలన్నారు, బాధిత కుటుంబ సభ్యులకు డబుల్ బెడ్ రూమ్ తో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము, 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలన్నారు, గిరిజనులపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా అరికట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, హోం శాఖ మంత్రి , డీ జి పి వెంటనే స్పందించి చైత్ర కుటుంబానికి కి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సిర్లీ హిల్స్ కాలనీలో గణపతి హోమం



బాలాపూర్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: పరమ శివపార్వతుల తనయుడు విగ్నేశ్వర దగ్గర శ్రీ మాతా ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిర్లా హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 2 గణేష్ మండపం వద్ద గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి 27 వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి లక్ష్మి దంపతులతో పాటు పలువురు దంపతులు హోమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హోమంలో పాల్గొన్న దంపతులందురు శ్రీమాతా ఉమెన్స్ అసోసియేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమిత్ర శ్రీనివాస్ గౌడ్, అరుణ లక్ష్మణ్ చారి, సుశీల రామచంద్రయ్య, శ్రీలత సంపత్, పద్మ పెంటయ్య, పల్లవి దేవానంద్, కాలనీవాసులు సంగీత, మంజుల, శ్యామల, స్వప్న, వెంకటేష్, శివకుమార్ చారి, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పెద్దలు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ లో ఖాళీ అయిన పదవుల ఎన్నిక

**వికారాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రవీందర్**





వికారాబాద్ సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా ప్రెస్ క్లబ్ లో అనివార్య కారణాలతో ఖాళీ అయిన పదవులను సభ్యుల సమక్షంలో చర్చించి ఏకగ్రీవంగా ఎన్నుకొని నియమించామని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రవీందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వికారాబాద్ విలేఖరుల మిత్ర బృంద సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా కోరె నాగరాజు ( టివి 5), ఉపాధ్యక్షులుగా దొడ్ల ఆనంద్ ( జ్యోతి ), సమన్వయ కార్యదర్శిగా మాచన్నగారి గైబులు ( ప్రజాపాలన ), కార్యదర్శిగా కోటపల్లి సంతోష్ ( 6 టివి ), నిర్వాహణ కార్యదర్శులుగా మర్రి నాగిరెడ్డి ( ఏబి టివి క్రైమ్ ), కోటపల్లి నర్సిములు ( ప్రజాజ్యోతి )లను ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మాణించి ఆమోదించనైనదని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోరె నాగరాజు మాట్లాడుతూ.. విలేఖరుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ విలేఖరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో టీఆర్ఎస్ గ్రామ శాఖ ఎంపికలు



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని ఆదివారం టిఆర్ఎస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఎం తుర్కపల్లి, ముద్దాపురం,మోగిలిపాక, వెంకటాపురం,వేములకొండ, పహిల్వాను పురం గ్రామాల్లో గ్రామశాఖలను ఎన్నుకున్నారు. ఎం తుర్కపల్లి అధ్యక్షుడుగా బెల్లి నర్సింహ,ప్రధాన కార్యదర్శిగా దనీరేకుల లింగయ్య, ముద్దాపురం అధ్యక్షుడుగా వాకిటి ధర్మారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నాయిని నర్సిరెడ్డి, మోగిలిపాక అధ్యక్షుడుగా భీమనబోయిన భిక్షపతి,ప్రధాన కార్యదర్శిగా జడిగే మహేష్,వెంకటాపురం అధ్యక్షుడుగా జెట్టి నరేష్,ప్రధాన కార్యదర్శిగా జక్కుల ఐలయ్య,వేములకొండ అధ్యక్షుడుగా సాయిని నాగేష్,ప్రధాన కార్యదర్శిగా ఇంజమూరి రామ లక్ష్మయ్య,పహిల్వాన్ పురం అధ్యక్షుడుగా గూడూరు నర్సింహారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రేపాక నర్సింహ లను ఏకగ్రీవంగా ఎందుకున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డేగల పాండు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఎంపిటిసి తుమ్మల వెంకట్ రెడ్డి,మచ్చ గిరి దేవస్థానం ఛైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, సర్పంచులు కొత్త నర్సింహ, తుమ్మల వెంకట్ రెడ్డి,బోడ లక్ష్మమ్మ బాలయ్య, నాయకులు రమేష్, శంకరయ్య,ఆకుల వెంకటేష్, జనార్ధన్ రెడ్డి,మహేష్, సత్యనారాయణ, బాలరాజు,రామచంద్రము పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ



బాలాపూర్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేదలకు ఎల్లవేళలా ఆదుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో22వ డివిజన్ కార్పొరేటర్ లిక్కి మమత క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో శివ నారాయణపురం కాలనీలో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చేతుల మీదగా అందజేశారు. సీఎం సహాయనిధి పొందిన బాధితులు కొండమీది ప్రభాకర్ గుండె ఆపరేషన్ కొరకు 60 వేలు రూపాయలు, అనురాధ 42000 రూపాయలు చెక్కులు అందజేశారు. ఆ నిరుపేదలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏం. రాకేష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతో హక్కులు సాధించుకోవాలి

**తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల దాసు**




బెల్లంపల్లి సెప్టెంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లాల తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని బలోపేతం చేసి హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల దాస్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఎల్తూరి శంకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో కార్మిక సంఘాన్ని బలోపేతం చేసి హక్కుల సాధన కోసం కలసి కట్టుగా పోరాటం చేయాలని,మోడీ, కె సి ఆర్ చేస్తున్న కార్మిక వ్యతిరేకవిధానాలకు పోరాటంతో మెడలు వంచి హక్కులు సాధించు కోవాలని అన్నారు. అక్టోబర్ నెలలో జరిగే రాష్ట్ర మహాసభకు జిల్లా ప్రతినిదులు హాజరు కావాలని అన్నారు. ఈ మహాసభలో ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి, చిప్ప నరసయ్య,లు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సభలో సి పి ఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షుడు గుండ మాణిక్యం,భవన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోశం,వివిధ మండల మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సిఐటియు కార్మిక గర్జన




ఇబ్రహీంపట్నంసెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం తుర్కయంజాల్ పరిధిలో సి ఐ టి యు కార్మిక గర్జన పాదయాత్ర ఈ నెల ఎనిమిదో తారీకు ప్రారంభమై తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి రావడం జరిగింది. ఈ సందర్భంగా సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీదేవి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కుల పై దాడిని తీవ్రతరం చేసింది, 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు రేపు లేబర్ కోడు లను తీసుకొచ్చి, కరోనా కష్టకాలంలో ప్రజలను పట్టించుకోకుండా పార్లమెంటులో ప ప్రతిపక్షాల గొంతు నొక్కి కార్మిక సంఘాల అభిప్రాయాలను బుట్టదాఖలు చేసి . కార్మిక వ్యతిరేక కోడ్ లు చేసింది. ఈ కోడ్ ను రద్దు చేయాలని స్నేహితుడు డిమాండ్ చేస్తుంది, తెలంగాణ వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు భారీగా,జీతాలు పెంచుకున్నారు. రాష్ట్రంలో కార్మికుల వేతనాలు మాత్రం పెంచలేదు, కార్మిక గర్జన పాదయాత్రలో, ఎస్ వీరయ్య గారు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ గారు, రాష్ట్ర మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి , పాలడుగు భాస్కర్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి , సి ఐ టి యు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు , సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున గారు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాడి గల భాస్కర్, సి ఐ టి యు రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్, సిఐటియు మండల నాయకులు, వివిధ రంగాల కార్మికవర్గం భారీ సంఖ్యలో పాదయాత్రకు స్వాగతం పలికి అబ్దుల్లాపూర్మెట్ మండలంలో జయప్రదం, జయప్రదం చేశారు. నరసింహ సిఐటియు జిల్లా నాయకులు. కోరారు.



# ఉప్పల్లో గణేషుల నిమజ్జనానికి సర్వం సిద్ధం చేయించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని కొలనులో కార్పొరేటర్ మందముళ్ళ రజితపరమేశ్వర్ రెడ్డి గణేషుల నిమజ్జనానికి ఏర్పాట్లను సిద్ధం చేశారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. కొలనులో వాటర్ రీఫిల్లింగ్ చేయించారు. ఇదే కాకుండా కొలను పరిసర ప్రాంతాలలో వెట్ మిక్స్, బారీకేట్లు, ఇతర సౌకర్యాలను రజితపరమేశ్వర్ రెడ్డి ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వసంత, డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్, మామిన్ల సతిష్, తెలకల రాంరెడ్డి, పంగా దుర్గా రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, మంద మురళీ కృష్ణ రెడ్డి, పాలడుగు లక్ష్మణ్, పీటర్, సతిష్, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి, రఘు, బంటి, కన్నమైన నరేష్ రాం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్-19 నిబంధనలు పాటించని వాణిజ్య సముదాయాలు





యాదాద్రి 12 సెప్టెంబర్ ప్రజాపాలన: కోవిడ్-19 నిబంధనలు పాటించని వాణిజ్య సముదాయాలు. ప్రభుత్వం తీసుకున్న కఠినమైన నిర్ణయాల మూలంగా రెండవ విడత కరోనా రాష్ట్రంలో అదుపులోకి వచ్చిందనే సంగతి విధితమే. ఆఫీస్, మార్కెట్ సముదాయాలు హోటల్, బస్ మరియు రైలు ఇతర ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులను చేరవేసే వాహనాలలో తప్పని సరిగా శానిటైజర్/నీటితో చేతులను శుభ్రంగా కడుక్కోవాలి మాస్కు తప్పని సరిగా ధరించాలి, భౌతిక దూరం పాటించాలని అధికారులు పదే పదే గుర్తు చేస్తున్నారు. కొందరు యస్.ఎమ్.ఎస్ విధానంను సక్రమంగా పాటిస్తు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రభుత్వానికి దోహదం చేస్తున్నారు. ఇలాంటివి తమకు పట్టవంటూ కనీసం మాస్కు కూడా ధరించని వారున్నారనేది యదార్థం. యాజమాన్యం తమ సిబ్బందికి కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రవర్తించాలి. సిబ్బందికి మాస్కులు ఇప్పించాలి మరియు వారికి వినియోగదారులతో ఎలా మసలు కోవాలో తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బ్రహ్మకమలంతో మాచన్నగారి సౌమ్య



వికారాబాద్ బ్యూరో 12 సెప్టెంబర్ ప్రజాపాలన : ఇప్పటి వరకు మా ఇంట 8 బ్రహ్మకమలాలు వికశించడం చాలా సంతోషంగా ఉందని మాచన్నగారి సౌమ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ద్వాదశ సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే బ్రహ్మకమలాలు వికశిస్తాయని పేర్కొన్నారు. బ్రహ్మకమలాలతో శివారాధన చేస్తే దైవాశీస్సులు మెండుగా లభిస్తాయని వెల్లడించారు. బ్రహ్మకమలాలు వికశించిన ఇంట సుఖ సంతోషాలు పరిఢవిల్లుతాయని పెద్దల ఉవాచ అని గుర్తు చేశారు. బ్రహ్మకమలాలతో రుద్రాభిషేకం నిర్వహించిన వారికి శివుని అనుగ్రహం తప్పక ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమ్మ మాచన్నగారి వనజ, చెల్లెలు మాచన్నగారి సౌజన్యలు బ్రహ్మకమలం వికశించడంతో హర్షం వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోయగూర అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు జడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డిలు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు మహిపాల్ రెడ్డి,క్యాదరి శ్రీనివాస్,ఆవుల స్వామి,అంజయ్య,బుర్ర నరసింహ,శ్రీనువాసు ,శ్రీశైలం,వేముల ఎట్టయ్య,సురకంటి సాయి రెడ్డి,నాగార్జున రెడ్డి, జగన్,వెంకటేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు అభినందనలు

మధిర, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:చాకలి ఐలమ్మగా ప్రసిద్దులరాలైన చిట్యాల ఐలమ్మ 1895-1985జయంతిని 26/09/న వర్ధంతిని10/09నప్రతిసంవత్సరంఅధికారాయుతంగా ప్రభుత్వపరంగా జరుపుటకు నిన్న ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్ గారికి అభినందనలు తెలియజేస్తూ నేడు జరిగిన టీడీపీ మధిర నియోజకవర్గ కార్యాలయంలో మధిర టౌన్ టీడీపీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హర్షం ప్రకటించనైనది చిట్యాల ఐలమ్మ చిత్ర పటానికి మధిర టౌన్ టిడిపీ అనుబంధ బిసి సెల్ మరియు రజక సంఘం నాయకులు నట్ట వెంకటేశ్వరులు పూలమాలవేసారు హాజరైన మధిర రూరల్





మండల అధ్యక్షులు మారనీడుపుల్లారావుకార్యదర్శి మాదాల నరసింహారావు రాష్ట్రతెలుగుయువత కార్యదర్శి మైనీడి జగన్మోహన్ రావు ఖమ్మం జిల్లా టీడీపీ నాయకులు వంగాల రామకోటి వేమిరెడ్డి రాణి మండలనాయకులు వేల్పుల కొండ పగిడిపల్లి కాశిరావు గడ్డం మల్లిఖార్జునరావు గూడెల్లి నాగేశ్వరరావు పాశం రామనాథం వీరవల్లి కోటేశ్వరరావు రజక సంఘం నాయకులు మల్లెల వెంకయ్య పరిగల రమణ జిన్నేపల్లి మురళి గండేపల్లి నరసింహారావు మల్లెలబాబు తదితరులు ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి ఆమెభారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నిజాం నిరంకుశ పాలనకు జాగీర్దార్ల జమీందార్ల రాజాకార్ల దాష్టీకానికి వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో ప్రసిద్ధ పాత్ర నిర్వహించిన దానికి లభించినదే ఈ గుర్తింపు అని ఇది ఐలమ్మ ఘనతే అని జే జే పలికారు పోరాటాలు త్యాగాలు చేసిన సమకాలీన బడుగు బలహీన వర్గ నాయకులను యెల్లకాలం మరవటం ప్రజలను మభ్య పెట్టటం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు అని నిరూపితమైందని రామనాథం మాట్లాడుతూ స్పష్టం చేశారు పేద ప్రజలకు దళితులకు బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన, ప్రజలలో మంచి పేరున్న తెలుగుదేశం పార్టీకి మంచి భౌషత్ ఉంటుందని , గుర్తింపు ఉంటుందని ఇలమ్మకు లభించిన ఘన గుర్తింపే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ప్రసంగిస్తా అన్నారు అలానే తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడి గెలిచిన అనేకమందికి గొప్ప రాజకీయ అవకాశాలు కేసీఆర్ గారికికూడాకల్పించిన దివంగత నందమూరి తారకరామారావు గారి జయంతి ,వర్ధంతులను అధికారయుతంగా ప్రభుత్వమే నిర్వహించే విధంగా కేసీఆర్ ఉత్తర్వులు ఇవ్వాలని రామనాథం కోరారు.

## మియాపూర్‌లో వివాహిత ఆత్మహత్య

హైదరాబాద్: నగరంలోని మియాపూర్‌లో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. భర్త, అత్త, మామల వేధింపులే కారణమని మృతిరాలి బంధువులు ఆరోపిస్తున్నారు. మృతురాలు పావని స్వగ్రామం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్. పెద్దల అంగీకారంతో ఏడాది క్రితం పావని, శ్రావణ్ కుమార్ రెడ్డి పెళ్లి చేసుకున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నానని చెప్పి భర్త మోసం చేశాడు. వివాహం జరిగిన వారం నుంచే భర్త, అత్తమామలు, ఆడపడుచు వేధింపులకు దిగారని ఆరోపిస్తున్నారు. అదనపు కట్నం కోసం వేధింపులతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాతో మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. భర్త శ్రావణ్ కుమార్ రెడ్డి, అత్త శకుంతల, మామ హిమవంత్ రెడ్డి, ఆడబిడ్డ మౌనికతో పాటు ఆమె భర్తపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## శ్రీరామ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





మధిర సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:మధిర: మండలం -దేశినేనిపాలెం గ్రామంలో శ్రీ రామ్ గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదులుగా హై కేర్ హాస్పిటల్ డాక్టర్ %జు%.మురళి కృష్ణ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూమాటి పెద్ద నర్సిరెడ్డి , గ్రామ సర్పంచ్ ఆవుల ఝాన్సీ కిరణ్ మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగాన్టే ఈ సంవత్స వినాయక చవితిఅన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు సాగర తో భార్యను దానం చేస్తూ ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉండాలని వారు తెలిపారుతూమాటి శ్రీనివాస్ రెడ్డి వారి కుమారులు పుల్లారెడ్డి, రాజేష్ రెడ్డి. ఈ అన్నదాన కార్యక్రమంలో శ్రీరామ్ గణేష్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్యా.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## కామాంధుడిని కఠినంగా శిక్షించాలి

**డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మిడివెల్లి రాజ్ కూమార్**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రజాపాలన :హైదరాబాద్ లోని సింగరేణి కాలనీలో ఆరేళ్ల బాలిక పై అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్యచేసిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మిడివెల్లి రాజ్ కూమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో చిన్నారి పై జరిగిన దుర్మార్గపు చర్య ను కండిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ .కృష్ణ కాలనీ ఏరియాలో మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు.హైదరాబాద్ లోని సింగరేణి కాలనీలో ఉన్నటువంటి ఆరేళ్ల బాలిక పైన రాజు అనే కామాంధుడు అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్యచేశాడని అన్నారు. మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు ఉన్నా వాటిని వేగంగా అమలు చేయక పోవడం, న్యాయం అందించడంలో జరిగే జాప్యం, నిర్లక్ష్యం కారణంగా ఈలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయ ని అన్నారు. నేర దర్యాప్తులో రాజకీయ జోక్యం, కుల, వర్గవివక్షలు సామాన్యు లకు న్యాయం అందని ద్రాక్ష గా మారు తుందని ఆవేదన వ్యక్తంచేశారు. మీడియా కూడా ఈ సంఘటన పై పూర్తి స్థాయిలో స్పందించక పోవడం దురదృష్టం అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని హత్యలు చూడాలి, ఈ రాష్ట్రంలో ప్రియాంక హత్య కి వచ్చిన స్పందన పసిపాప పై జరిగిన హత్యకు ఎందుకు రావడం లేదు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవాలని అన్నారు. బాదిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని , వెంటనే ఇరవై లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



బోనకల్, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ మరియు ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీటింగ్లో గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ గత ఎన్నికల సమయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం 1000కోట్లతో నిధులు ఏర్పాటు చేస్తాను అని హామీ ఇవ్వడంజరిగింది.కానీఇంతవరకుఆర్యవైశ్య కార్పొరేషన్ కొరకు ఇచ్చిన హామీని అమలుపరిచలేదు తక్షణమే ఆర్యవైశ్య కార్పొరేషన్ కొరకు నిధులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ సాధన సమితి అధ్యక్షులు మునగాల కాంతారావు,ఖమ్మం జిల్లా కన్వీనర్ కుంచం కృష్ణారావు, నంబూరు మురళీ కృష్ణ అన్నారు. అనంతరం కార్యక్రమం లో ఖమ్మం పట్టణ కన్వనర్ (సహాయ కార్యదర్శి) గా తుమ్మలపూడి శ్రీనివాసరావు, బోనకల్ మండలం కన్వీనర్ గా చవట మధు, ను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బచ్చు వెంకటేశ్వరరావు, తుమ్మలపూడి శ్రీనివాసరావు, గుర్రం నరేష్, గుర్రం వెంకటేశ్వరరావు, గెల్లా ఉదయ్ కుమార్, కలవల లక్ష్మీనారాయణ, రంగా జనార్ధన్, మిరియాల రవికుమార్, పులఖండం వెంకటేశ్వర్లు,పళ్ళ పోతుల గోపి,రంగా హనుమంతు రావు పాల్గొన్నారు.

## పిజి పరీక్షల హాల్ టికెట్లు అందుబాటులో లేక పోవడంతో అయోమయంలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులు



హైదరాబాద్ సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:పిజి పరీక్షల హాల్ టికెట్లు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో అందుబాటులో లేకపోవడంతో అయోమయంలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులు. కోవిడ్ ప్రపంచాన్ని కుదిపేసిన విషయం విదితమే. దీనితో అన్ని రంగాలు కుదేలయినాయి. కరోనా మూలంగా విద్యార్థుల చదువులు అటకెక్కినాయని ఆవేదన చెందిన తల్లిదండ్రులు. ఇందులో దూర విద్యా విద్యార్థులు తీసిపోలేదు. అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం 24 జులై 2021 నాటి ప్రకటన ప్రకారం 13 సెప్టెంబర్ 2021 నుండి యంబిఏ మరియు ఇతర పిజి మూడవ సంవత్సరం/ మూడవ సెమిస్టర్ పరీక్షలు మొదలవుతాయని ప్రకటించారు. నేటి వరకు అంటే ఆదివారం 12 వ తేది వరకు కూడా పిజి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అంబేద్కర్ విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లోకి రాలేదు. అంతే కాకుండా పిజి పరీక్షలకు సంబంధించిన ఎలాంటి సమాచారం అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు అయోమయంలో పడుతున్నారు. 13 సెప్టెంబర్ సోమవారం నుండి పిజి పరీక్షలు మొదలవుతాయా లేదా అని ప్రశ్నిస్తున్న విద్యార్థులు. పిజి పరీక్షలు జరుగుతవా లేదా? అనే సంధిగ్ధంలో ఉన్న విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత యునివర్సిటీ అధికారులది. వెంటనే 13 సెప్టెంబర్ నుండి జరుగవలసిన పిజి పరీక్షల గురించి విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో పొందుపరిచి వారి సందేహాలను నివృత్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సాయిబాబా గుడి దగ్గర కాలవలో మురికి నీరు నిల్వ ఉన్నా పట్టించుకోని వైనం



మధిర, సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపల్ కమిషనర్ గారికి 4 రోజుల క్రితం తెలిపిన పట్టించుకోవట్లేదని అంటున్న ప్రజలు సిపిఎస్ స్కూల్ సాయిబాబా గుడి దగ్గర కాలవ కట్టినారు కాని ఆ కాల్వను వర్తక సంఘం మీదుగా కలపాల్సి ఉండగా ఇంతవరకు కలపక పోవటం వల్ల ఆ నీరు ఇక్కడ స్టాక్ అవటంవల్ల ఆ మురికి నీరు వాసన భరించలేక అక్కడున్న ప్రజలు, విద్యార్థులు, బాటసారులు



ఇబ్బంది పడుతున్నారు. నిత్యం సాయిబాబా గుడి దగ్గరప్రజలు వస్తూపోతూ ఉంటారు.కనీసంగా మున్సిపాలిటీ సిబ్బంది ఇప్పటికైనా స్పందించి ఆ కాలవ బాగు చేపించవలసిందిగా కోరుతున్న విద్యార్థులు, ప్రజలు.ఇది ఇలాగే ఉంటే డెంగు, మలేరియా, టైఫాయిడ్ అనేక రోగాలకు నిలయంగా మారుతుంది అంటున్న ప్రజలు...

## తెలంగాణా పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగలు వృధాకనీయంబెజవాడ రవి



మధిర సెప్టెంబరు 12, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణా పోరాట వారోత్సవాలలో భాగంగా ఈరోజు మడుపల్లిలో సాయుధ పోరాటంలో పాల్గొన్న యలమద్ది వెంకయ్య , ఊట్ల సాంబయ్య గార్ల స్థూపం వద్ద ఉన్నటువంటి పార్టీ పతాకాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి ఆవిష్కరించారు. వెంకయ్యగారి స్థూపనికి వారికుమారుడు యలమద్ది రాము,ఊట్ల సాంబయ్య గారి కుమారుడు కామేశ్వర్రావు, సిపిఐ మండలకార్యదర్శిఊట్లకొండలరావు,పూలమాలవేసి ఘనంగా నివాళు లార్పించారు.ఈసందర్భంగా బెజవాడ రవి మాట్లాడుతూ సాయుధ తెలంగాణా పోరాటం చారిత్రక పోరాటం అని అణచివేతకు, దుర్మార్గానికి వ్యతిరేకంగా సాగిన మహోజ్వల పోరాటమని అన్నారు.నిజాం నిరంకుశంత్వానికి,రాజాకార్ల దుర్మార్గానికి ఎదురొడ్డి నిలిచిన అమరవీరుల త్యాగలు వృధాకానీయమని, వారు చూపిన పోరుబాటలోనే మనమందరం ఈనాడు నయా గడీల పాలనకు చేరమగీతం పాడేందుకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయకార్యదర్శి చావా మురళి, పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, %ఖఊంట% జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, అన్నవరపు సత్యనారాయణ మందడపు అప్పారావు, పంగా శేషగిరి, నాగకృష్ణ, బ్రమ్మం,%ంని% కొండా, రామానుజం,మొదలగువారు పాల్గొని అమరవీరులకు నివాళులార్పించారు.

# వర్షాకాలంలో ఈ కూరగాయలను తగ్గించడమే బెటర్..

దంచి కొడుతున్న వానలతో చల్లబడిన వాతావరణం ఆహ్లాదాన్ని కలిగించడంతో పాటు, కొన్ని రుతుపరమైన ఇబ్బందులనూ తెచ్చిపెడుతూ ఉంటుంది. కాబట్టి వాటి మీద ఓ కన్నేసి ఉంచి, మెలకువగా వ్యవహరిస్తూ ఉండాలి. రుతువుల పరంగా వేర్వేరు కాలాల్లో వేర్వేరు ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. వానా కాలంలో వాత, పిత్త దోషాలు కలిగిన వారికి వివిధ రకాల రుగ్మతలు తిరగబెడుతూ ఉంటాయి. అవేంటంటే..

వాత: వేసవి ఫలితంగా భూమిలో బిగదీసుకుపోయిన వాయువులు, ఆమ్ల సహిత వాతావరణం మూలంగా, వాతం పెరిగి, వానాకాలంలో జీర్ణశక్తి సన్నగిల్లుతుంది.

పిత్త: వానాకాలంలో క్షీణించిన జీర్ణశక్తి మూలంగా వేసవిలో వేడి పెరగడంతో పాటు, పిత్తం కూడా పెరుగుతుంది. వానాకాలం చల్లని వాతావరణం చెలరేగిన వెంటనే లక్షణాలు ఇబ్బంది పెట్టడం మొదలుపెడతాయి.

ఆయుర్వేద చికిత్సలతో...

వర్ష రుతువులో వాతం పెరగడం, పిత్తం పేరుకుపోవడం మూలంగా ఈ కాలంలో కొన్ని రకాల సమస్యలు విపరీతంగా వేధిస్తాయి. కాబట్టి వాతం, పిత్తాలను సమతుల్యం చేసే ఆహారపుటలవాట్లు, జీవనశైలి మార్పులను స్వాగతించాలి. లేదంటే వర్ష రుతువులో వేధించే టైఫాయిడ్, కలరా, కామెర్లు, జలుబు, దగ్గు మొదలైన ఇబ్బందులు తప్పవు. ఈ రుగ్మతలు దరి చేరకుండా ఉండాలంటే అభ్యంగనం లేదా నూనెతో మర్దన, స్వేదనం, బస్తి చికిత్సలను క్రమం తప్పక అనుసరించాలి.

అభ్యంగనం

వర్షాకాలంలో పెరిగే కీళ్ల నొప్పులు, ఎముకల నొప్పుల నుంచి విముక్తి పొందడానికి అభ్యంగనం ఆచరించాలి. వర్షాకాలంలో వన్నె తగ్గి, నిర్జీవంగా తయారయ్యే చర్మానికి కూడా ఈ చికిత్స ఎంతో మేలు చేస్తుంది. చర్మానికి తేమ, మెరుపులను ఇవ్వడంతో పాటు ఎముకలు బలపడేలా చేస్తుంది అభ్యంగనం. నూనెతో మర్దన తర్వాత తీసుకునే ఆవిరి స్నానం వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకుని విషతుల్య వ్యర్థాలు శరీరం నుంచి బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా వాపులు, నొప్పులు తగ్గడంతో పాటు బిగుసుకుపోయిన కీళ్లు వదులవుతాయి.

స్వేదనం

దీన్లో రెండు రకాల చికిత్సలు ఉంటాయి. ఔషధ మొక్కల ఆకులను ఉడికించి ఉపయోగించే 'పత్ర స్వేదనం' చికిత్స వల్ల ఆర్థ్రయిటిస్ నొప్పులతో పాటు, ఎముకలు, కీళ్లకు సంబంధించిన వెన్ను సంబంధ స్పాండిలోసిస్ సమస్యలు కూడా అదుపులోకి వస్తాయి. రుక్ష స్వేదనం అనే ఉష్ణ చికిత్స వల్ల రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ నొప్పులు తగ్గుముఖం పడతాయి.

బస్తి (ఎనీమా)

ఈ చికిత్సలో వాడే నూనెలు, ఇతర కషాయాలు వాత దోషాన్ని హరిస్తాయి. వాత దోషం మూలంగా శరీరంలో చేరుకున్న మలినాలు నూనె లేదా కషాయ ఎనీమాల వల్ల బయటకు వెళ్లిపోతాయి.

జలుబు, దగ్గులకు ఆయుర్వేద చికిత్స!

వర్షాకాలం జలుబు, దగ్గు అత్యంత సహజం. ఈ రుగ్మతలను తేలికగా వదిలించుకోవాలంటే....

కొన్ని చుక్కల నిమ్మరసం, చిటికెడు దాల్చినచెక్క పొడి, అర చెంచా తేనెలను కలిపి రోజూ రెండు పూటలా తీసుకోవాలి.



రోజంతా గోరువెచ్చని నీళ్లు తాగుతూ ఉండాలి. వేడినీళ్లు జలుబు, దగ్గు, గొంతు నొప్పులకు కారణమయ్యే వైరస్‌లతో పోరాడే శక్తినిస్తాయి. అలాగే శరీరంలోని ఇన్‌ఫెక్షన్లను బయటకు తోలి, శరీరానికి సరిపడా హైడ్రేషన్‌ను అందిస్తాయి. రోజుకొక ఉసిరి కాయ తింటూ ఉన్నా కాలేయం ఆరోగ్యం భేషుగ్గా ఉండి, రక్త ప్రసరణ మెరుగై వ్యాధికారక క్రిముల నుంచి రక్షణ పొందగలుగుతాం! అవిసె గింజలను నీళ్లలో చిక్కబడేవరకూ ఉడికించి, వడకట్టాలి. ఈ కషాయంలో నిమ్మరసం, తేనెలను కలిపి తీసుకున్నా జలుబు, దగ్గులు తగ్గుతాయి. నల్లమిరియాలు, బెల్లం, జీలకర్ర నీళ్లలో మరిగించి, తీసుకున్నా జలుబు, దగ్గు వల్ల పట్టేసిన ఛాతీ వదులై ఊపిరి అందుతుంది. క్యారట్ రసం తాగడం వల్ల జలుబు దరి చేరకపోగా, వచ్చిన జలుబు కూడా త్వరగా తగ్గిపోతుంది.

ఆయుర్వేద చికిత్సలతో జ్వరాలు బలాదూర్!

ఆయుర్వేదం జ్వరాలను రెండు రూపాల్లో అంచనా వేస్తుంది. జ్వరాన్ని జ్వరంగానూ లేదా ఇతర రుగ్మతల లక్షణంగానూ పరిగణించి, తదనుగుణ చికిత్స అందిస్తే రుగ్మత అదుపులోకి వస్తుంది. రుతువును బట్టి ఆ కాలంలో వచ్చే జ్వరాలకు ఆయుర్వేదంలో వేర్వేరు పేర్లు ఉన్నాయి. వర్ష రుతువులో వచ్చే జ్వరాలకు ఆయుర్వేదంలో 'వతజ జ్వరం' అని పేరు. ఈ జ్వరాలకు ఆయుర్వేదంలో చక్కని చిట్కాలు ఉన్నాయి. గ్లాసుడు నీళ్లలో చిటికెడు దాల్చినచెక్క పొడి, చిటికెడు మిరియాలపొడి కలిపి వేడి చేసి, నిమ్మరసం కలుపుకుని తాగితే జ్వరంతోపాటు, గొంతు నొప్పి కూడా తగ్గుతుంది.

జీలకర్ర అద్భుతమైన యాంటీసెప్టిక్!

జీలకర్ర పొడి కలిపి మరిగించిన నీటిలో తేనె కలుపుకుని తాగితే వర్షాకాల సంబంధ జ్వరాలు తగ్గుముఖం పడతాయి. జ్వరంతో పాటు విపరీతమైన జలుబు, దగ్గు కూడా ఉంటే గోరువెచ్చని తేనెలో పావు చెంచా దాల్చిన చెక్క పొడి కలిపి రోజుకు మూడు సార్లు తీసుకోవాలి.

డెంగ్యు జ్వర చికిత్స!

ఆయుర్వేదంలో ఈ జ్వరాన్ని 'దండక జ్వరం' అంటారు. ఈ జ్వరం వేధిస్తున్నప్పుడు తేలికగా అరిగే గంజి ఆహారంగా ఇవ్వాలి. తులసి, యాలకులు వేసి కాచిన కషాయాన్ని ఇవ్వాలి. కారాలు, నూనెలు తగ్గించి వండిన ఆహారం ఇవ్వాలి. పునర్వవ మూలికతో తయారైన కషాయంతో డెంగ్యు జ్వరం అదుపులోకి వస్తుంది. అలాగే వ్యాధి నిరోధకశక్తిని పెంచడం ద్వారా పరోక్షంగా ఈ జ్వరం తగ్గేలా చేయవచ్చు. కాబట్టి రోగనిరోధ శక్తిని పెంచే తులసి నీళ్లను రోజంతా తాగించాలి. అలాగే రోజు మొత్తంలో 10 నుంచి 15 తులసి ఆకులు నమిలించాలి. డెంగ్యు జ్వరాన్ని తగ్గించే 'ధతుర' మూలికను ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో వాడాలి. మెంతి ఆకులతో తయారుచేసిన తేనీరు తాగుతూ, ద్రాక్ష, దానిమ్మ రసాలు తీసుకున్నా డెంగ్యు జ్వరం తగ్గుముఖం పడుతుంది.

ఛాతీలో ఇబ్బందికి 'దీర్ఘ ప్రాణాయామం'!

ర్షాకాలం చల్లని వాతావరణం మూలంగా ఛాతీలో కఫం పేరుకుపోయి ఊపిరి ఇబ్బందవుతుంది. శ్వాస పీల్చుకోవడం కష్టమవుతుంది. ఈ ఇబ్బందులు తొలగాలంటే 'దీర్ఘ ప్రాణాయామం' సాధన చేయాలి. ఇందుకోసం నేల మీద నిటారుగా కూర్చుని, గాలి పీల్చుకోవాలి. ఈ గాలి ఛాతీ పై ప్రదేశాన్ని, తర్వాత పొట్టనూ నింపాలి. తిరిగి గాలిని బయటకు వదిలే తీరు వ్యతిరేక క్రమంలో సాగాలి. ఇలా మూడు నిమిషాలపాటు రోజులో కనీసం నాలుగు సార్లు సాధన చేయాలి. ఇలా చేస్తే ఛాతీ, ఊపిరితిత్తుల్లో రక్తప్రసరణ పెరిగి కఫం వదులై బయటకు వస్తుంది.

వర్ష రుతువు ఆహారం!

ఎర్ర బియ్యం, గోధుమలు, జొన్నలు ఈ కాలంలో శ్రేష్ఠం.

సొరకాయ, పొట్లకాయ, దొండకాయ ఎక్కువగా తినాలి. పప్పుల్లో కందిపప్పు, పెసరపప్పు, మినపప్పు ఎక్కువగా తీసుకోవాలి. ఖర్జూరం, ద్రాక్ష, కొబ్బరి తింటూ ఉండాలి. ఆవు పాలు, మజ్జిగ, నెయ్యి క్రమం తప్పక తీసుకోవాలి. ధనియాలు, జీలకర్ర, బెల్లం, పుదీనా, ఇంగువ, మిరియాలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.

ఇవి తగ్గించాలి!

రాగులు, బార్లీ తీసుకోకూడదు. పాలకూర, కాకరకాయ, క్యాబేజీ తగ్గించాలి. బఠాణీ, సెనగపప్పు తినకూడదు. బంగాళాదుంప, సగ్గుబియ్యం, క్యారెట్ తగ్గించాలి. తీపి వంటకాలు, పన్నీర్, శ్రీఖండ్‌లకు దూరంగా ఉండాలి.

కషాయాలతో వర్ష రుతువు రుగ్మతలు దూరం!

మూలికలు, పత్రాలు, సుగంధ ద్రవ్యాలతో తయారయ్యే కషాయాలు వర్ష రుతువు వేధించే పలు రుగ్మతలకు దివ్యౌషధంలా పని చేస్తాయి. అవేంటంటే...

రోగనిరోధకశక్తి: ఈ రుతువులో సన్నగిల్లే వ్యాధి నిరోధకశక్తిని మెరుగు పరుచుకోవడం కోసం యాలకులు, దాల్చినచెక్క, తెల్ల మిరియాలు వేసిన నీటిని మరిగించి తాగాలి. రుచి సహించకపోతే కొద్దిగా తేనె కలుపుకోవచ్చు. ఈ కషాయం ప్రతి రోజూ తీసుకుంటే వ్యాధి నిరోధకశక్తి మెరుగ్గా ఉండి, వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి.

అజీర్తి: వానాకాలం తగ్గే అజీర్తిని సరిచేయడం కోసం నీటిలో వాము, సోంపు వేసి మరిగించి, తేనె కలిపి తీసుకోవాలి. భోజనం చేసిన ప్రతిసారీ ఈ కషాయం తాగుతూ ఉంటే, అజీర్తి సమస్య తలెత్తదు.

సాధారణ జ్వరం: ఏడు తులసి ఆకులు, ఐదు లవంగాలు తీసుకుని దంచాలి. వీటిని మరిగించిన నీటిలో కలిపి, కొద్దిగా సముద్రపు ఉప్పు చేర్చి, రెండు రోజులపాటు రోజుకు రెండుసార్లు తాగాలి. ఇలా చేస్తే వర్ష రుతు సంబంధ సాధారణ జ్వరాలు తగ్గుతాయి.

తేలికైన ఆరోగ్య చికిత్సలు!

నీటి సంబంధ రుగ్మతలు దరి చేరకుండా వేడి చేసిన నీరే తాగాలి. వానాకాలంలో అత్యంత సాధారణమైన గొంతు నొప్పి నుంచి ఉపశమనం పొందడం కోసం గోరువెచ్చని పాలలో పసుపు కలుపుకుని తాగాలి. తులసి నీళ్లలో పసుపు కలిపి, కషాయం తయారు చేసుకుని నోరు పుక్కిలిస్తున్నా గొంతు నొప్పి తగ్గుతుంది.

## హోమియోతో కీళ్లనొప్పుల నుంచి విముక్తి

కాలు కదిపితే నొప్పి. వంగినా, కూర్చున్నా చెప్పలేనంత బాధ. మందులతో తాత్కాలిక ఉపశమనమే తప్ప పరిష్కారం మాత్రం శూన్యం. ఈ సమస్యకు సర్జరీ ఒక్కటే మార్గమా? అయితే ఆ అవసరం లేకుండా హోమియో చికిత్సతో నమ్మకమైన పరిష్కారం లభిస్తుందని అంటున్నారు ప్రముఖ హోమియో వైద్యనిపుణులు డాక్టర్ మధు వారణాశి.



మారుతున్న జీవనవిధానం, శారీరక శ్రమ లోపించడంతో ప్రతి మనిషీ ఏదో ఒక నొప్పితో బాధపడుతున్నాడు. పోషకాహారలోపం, వ్యాయామం చేయకపోవడం, అధిక బరువు, ఒకే భంగిమలో కూర్చుని పనులు చేయడం లాంటి వాటి వల్ల 20 లేదా 30 ఏళ్ల వయసులోనే నొప్పులు కనిపిస్తున్నాయి. కీళ్లకు సంబంధించిన సమస్యలను ఆర్థరైటిస్ అంటారు. దీన్లో దాదాపు వంద రకాలు కనిపిస్తాయి. మోకాళ్లు, వెన్నెముక, మెడ, తుంటి, భుజాలు ఆర్థరయిటిసకు గురవుతూ ఉంటాయి. అధిక బరువు, శారీరక శ్రమ లోపించడం, హార్మోనల్ ఫ్యాక్టర్స్ వల్ల కీళ్లు త్వరగా అరుగుతాయి. కీళ్ల అరుగుదలతో వచ్చే ఈ వ్యాధిని ఆస్టియో ఆర్థరయిటిస్ లేదా డీజనరేటివ్ ఆర్థరయిటిస్ అంటారు. మోకాళ్లలో కార్టిలేజ్ అరగడం వల్ల, సైనోవియల్ ఫ్లూయిడ్ తగ్గడం వల్ల కీళ్లు రెండూ ఒరుసుకుపోయి నొప్పి, వాపు మొదలై కీళ్లు కదపడం ఇబ్బందిగా మారుతుంది. ఆర్థరయిటిసలో ముఖ్యమైనవి ఆస్టియో ఆర్థరయిటిస్, రుమటాయిడ్ ఆర్థరయిటిస్, సర్వైకల్ స్పాండిలోసిస్, ఆస్టియోపోరోసిస్, గౌట్, సోరియాటిక్ ఆర్థరయిటిస్.

కారణాలు

ఎముకలు అరిగిపోవడం వల్ల వచ్చే స్థితి ఆస్టియోఆర్థరయిటిస్ వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. అధిక బరువు, సరైన వ్యాయామం చేయకపోవడం, వయసు పైబడడం, ఎక్కువగా జాగింగ్ చేయడం, ఎక్కువగా మెట్లు ఎక్కడం, మితిమీరిన వ్యాయామం, పోషకాహార లోపం, క్యాల్షియం లోపం, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, రసాయనాల సమతౌల్యం లోపం, హార్మోన్ల ప్రభావం, రోగనిరోధకశక్తి తగ్గడం, గాయాల వల్ల ఆర్థరయిటిస్ సమస్య తలెత్తుతుంది.

లక్షణాలు

మోకాలు కదిల్చినప్పుడు తలెత్తే నొప్పి క్రమేపీ నడవలేని స్థితికి చేరుస్తుంది. మెట్లు ఎక్కేటప్పుడు నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఉదయం కీళ్లు బిగుసుకుపోయినట్టు ఉంటాయి. లిగమెంట్లు బలహీనమై మోకాళ్లలో నొప్పి, వాపు ఉంటుంది. నొప్పులు ఉదయం తక్కువగా, రాత్రుళ్లు ఎక్కువగా ఉంటాయి.

వ్యాధి నిర్ధారణ

జాయింట్ ఎక్స్‌రే, ఎమ్మారై, ఆర్థోస్కోపీ, క్యాల్షియం, ఆర్‌ఎ ఫ్యాక్టర్, సీరం యూరిక్ యాసిడ్ పరీక్షలు

హోమియో చికిత్స

సర్జరీ అవసరం అనుకున్న చాలా కేసుల్లో హోమియో చికిత్స మెరుగైన జీవితాన్ని అందించగలుగుతుంది. నొప్పికి వాడే మాత్రలు తాత్కాలిక ఉపశమనాన్ని అందించినా, తిరిగి మరింత బాధపెడతాయి. కీలు మార్పిడి సర్జరీతో కొందరికి ప్రయోజనం ఉన్నా హోమియో చికిత్సతో అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు. సరైన వైద్యునితో సరైన చికిత్స తీసుకుంటే జీవితాన్ని మరింత సుఖమయం చేసుకోవచ్చు.

## జిమ్‌కు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి రోజూ అరగంట పాటు ఈ వర్కవుట్స్ చేస్తే..

ఆరోగ్యం నిక్షేపంగా ఉండాలంటే క్రమం తప్పకుండా ప్రతి రోజూ కనీసం అరగంట పాటైనా వ్యాయామం చేయాలి. అయితే ఇందుకోసం తప్పనిసరిగా జిమ్‌కు వెళ్లాలనే నియమం లేదు. ఇంటిపట్టునే తేలికైన వ్యాయామాలతో శారీరక పటుత్వం సాధించవచ్చు. ఎలాంటి వ్యాయామం మొదలుపెట్టాలన్నా మొదట శరీరాన్ని వ్యాయామానికి సిద్ధం చేయాలి. ఇందుకోసం స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. ఆ తర్వాతే అసలైన వ్యాయామాలను మొదలుపెట్టాలి. ఇందుకోసం నేల మీద పడుకుని సీతాకోకచిలుక ఆకారంలో కాళ్లూ, చేతులూ కదిలించాలి. ఆ తర్వాత..



కాంబో వర్కవుట్!

హై నీస్: కాళ్ల మధ్య అడుగు దూరం ఉండేలా నిలబడాలి. మోకాళ్లను మడిచి నడుము దగ్గరకు మార్చి, మార్చి లేపుతూ ఉండాలి. ఇలా కాళ్లను లేపినప్పుడు చేతులతో మోకాళ్లను తాకుతూ ఉండాలి. ఇలా 30 సెకండ్ల పాటు చేయాలి.

బర్పీ: రెండు చేతులు గాల్లోకి లేపి ఎగరాలి. వెంటనే ముందుకు నేల మీద పడుకోవాలి. ఆలస్యం చేయకుండా లేచి నిలబడి మళ్లీ గాల్లోకి లేవాలి. ఇలా 30 సెకండ్ల పాటు చేయాలి.

మౌంటెయిన్ క్లైంబ్: చేతులు, పాదాల ఆసరాతో నేల మీద బోర్లా పడుకోవాలి. ఈ భంగిమలో మిగతా శరీరం నేలను తాకకూడదు. ఈ భంగిమలో ఉండి, పర్వతం ఎక్కుతున్నట్టుగా కాళ్లను నడుము దగ్గరకు, కిందకూ మార్చి, మార్చి కదిలించాలి. ఇలా 30 సెకండ్ల పాటు చేయాలి.

ప్లాంక్: మోచేతులు, పాదాల ఆసరాతో నేల మీద బోర్లా పడుకోవాలి. ఈ భంగిమలో మిగతా శరీరం నేలను తాకకూడదు. ఇలా 30 సెకండ్లు ఉండాలి. ఈ వ్యాయామాలు 3 సెట్లు చేయాలి.

సూపర్‌మ్యాన్!

చేతులు, కాళ్లూ చాపి కొద్దిగా వంపు తిరిగిన విల్లులా శరీరాన్ని వంచి ఉంచే సూపర్‌మ్యాన్ వ్యాయామం ఇది. ఇందుకోసం...

నేల మీద బోర్లా పడుకోవాలి.

చేతులు ముందుకు చాపాలి.

ఛాతీ, పొట్ట, నడుము నేల మీద ఆనించి ఉంచి, ముందుకు చాపిన చేతులను గాల్లోకి లేపాలి.

చేతులు లేపిన విధంగానే కాళ్లూ వెనక్కి లేపాలి.

ఈ భంగిమలో 30 నిమిషాలు ఉంటూ, 5 సెట్లు చేయాలి.

పొత్తికడుపు వ్యాయామాలు!

క్రంచెస్: నేల మీద వెల్లకిలా పడుకుని, రెండు చేతులు తల దగ్గర ఉంచి, నడుము పైభాగాన్ని వీలైనంతగా ముందుకు లేపే వ్యాయామం ఇది. ఇలా 25 క్రంచెస్ 3 సెట్లు చేయాలి.

లెగ్ రైజ్: వెల్లకిలా పడుకుని, కాళ్లు రెండూ ఒకేసారి నిటారుగా పైకి లేపి, నడుముకు సమాంతరంగా తీసుకువచ్చి, మళ్లీ దింపేయాలి. ఇలా 25 సార్లు, మూడు సెట్లు చేయాలి.

సైడ్ ఆబ్లిక క్రంచెస్: పక్కకు తిరిగి పడుకుని, కాళ్లు మడవాలి. చేతులను తల వెనకకు తీసుకువచ్చి, మెడకు ఆసరాగా ఉంచాలి. ఈ భంగిమలో నడుము పైభాగాన్ని పక్కకు లేపే ప్రయత్నం చేయాలి. ఇలా 25 సార్లు, మూడు సెట్లు చేయాలి.

ఇలా మొత్తం వ్యాయామాలకు కనీసం 45 నిమిషాలు కేటాయించాలి. ఒక్కొక వ్యాయామానికి మధ్య 30 సెకండ్ల పాటు విరామం తీసుకోవచ్చు. ఈ వ్యాయామాలు చేస్తున్నప్పుడు ఫ్యాన్ లేదా ఎసి వేసుకోకూడదు.

స్ట్రెచింగ్!

వ్యాయామాలు ముగిసిన తర్వాత శరీరాన్ని తిరిగి స్ట్రెచ్ చేసుకోవాలి.

# 'మాస్ట్రో'లో నా పాత్ర కొత్తగా ఉంటుంది: నభా నటేష్



నితిన్ నభా నటేష్ తమన్నా ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం మాస్ట్రో. శ్రేష్ఠ్ మూవీస్ పతాకంపై రాజ్ కుమార్ ఆకేళ్ళ సమర్పణలో ఎన్.సుధాకర్రెడ్డి నిఖితా రెడ్డి ఈ మూవీని నిర్మించారు. ఈ సినిమాకు మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 17న డిస్నీప్లస్ హాట్స్టార్లో రాబోతోన్న సందర్భంగా హీరోయిన్ నభా నటేష్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..అంధాదున్ సినిమా విడుదలైనప్పుడు చూశాను. అది బాలీవుడ్కు టర్నింగ్ పాయింట్ లాంటి సినిమా అని చెప్పుకోవచ్చు. అప్పట్లో అంధాదున్ గురించి చాలా వినిపించింది. ఈ రీమేక్లో ఆఫర్ రావడంతో చాలా హ్యాపీగా అనిపించింది. జనాలు ఇప్పుడు కొత్త సినిమాలు చూసేందుకు ఇష్టపడుతున్నారు. అలాంటి చిత్రంలో నాకు కూడా అవకాశం రావడం హ్యాపీగా అనిపించింది.ఇది నా మొదటి రీమేక్ సినిమా. అది నాకు భయంగా అనిపించింది. రాధికా ఆప్టే అద్భుతంగానటించింది. కానీ అది నేను ఎలా చేయగలను? అని భయం వేసింది. కానీ మళ్లీ సినిమా చూడకూడదు..ప్రభావితం అవుతాను అని అనుకున్నాను.కరోనా పీక్స్లో ఉన్న సమయంలోనే షూటింగ్ ప్రారంభించాం. మేమే మొదటగా సెట్కు వెళ్లామనుకుంటాను. అప్పుడు రెస్టారెంట్ పబ్ సీన్స్ చేశాం. ఎంతో మంది జూనియర్ ఆర్టిస్టు ఉండేవారు. షాట్ చేసేసి మేం పరిగెత్తే వాళ్లం. మా జాగ్రత్తలు మేం తీసుకునేవాళ్లం. అంధుడిగా నితిన్ అద్భుతంగా నటించారు. మా సీన్స్ సాంగ్స్ బాగా వచ్చాయి.కరోనా సమయంలో నావి రెండు సినిమాలు విడుదలయ్యాయి. ఇది మూడో సినిమా. ఇది వరకే నాకు ఓటీటీ భయం ఉండేది. ఏ సినిమా ఓటీటీలో వస్తుంది అని అనుకున్నాను. ఇంకా థియేటర్ల సమస్య ఉంది. కానీ ఇప్పుడు ఓటీటీలో అయితే అందరూ చూసేందుకు అవకాశం ఉంది.కథను మాత్రం తీసుకుని దర్శకుడు తన విజన్తో సినిమాను తీశారు. దానికి దీనికి సంబంధం ఉండదు. నా పాత్రలో ఎన్నో మార్పులు చేర్పులు చేశారు. తెలుగు చిత్రంలానే ఉంటుంది. కథలోని జీవం మాత్రం అలానే ఉంటుంది.రీమేక్ చేయడం ఇదే మొదటి సారి. కచ్చితంగా పోలికలు ఉంటాయి. మూవీ చూసిన తరువాత జనాలు ఎలాంటి రియాక్షన్ ఇస్తారనేది చూడాలి. నా పాత్రను ఒరిజినల్ దాంతో ఎలా పోలుస్తారు? అని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను.లాక్డౌన్ సమయంలో సినిమాలు చూడటమే నా పని. ఫస్ట్ వేవ్లో చాలా కంటెంట్ వచ్చింది. అన్ని భాషల చిత్రాలు చూశాను. కానీ ఈ సారి మాత్రం అంతగా కుదరలేదు. సినిమా షూటింగ్లతో బిజీగా ఉన్నాను. పైగా కంటెంట్ కూడా అంతగా రాలేదు.డబ్బింగ్ చెప్పే ప్రయత్నం చేశాను. కానీ కుదరలేదు. నేను బెంగళూరులో ఉంటున్నాను.. రావడం వెళ్లడం.. ఈ కరోనా నిబంధనలు.. ఇలా టైం కుదరలేదు. అందుకే డబ్బింగ్ చెప్పలేకపోయాను. తదుపరి చిత్రాల్లో కచ్చితంగా డబ్బింగ్ చెబుతాను.లాక్డౌన్ తరువాత ఇండియాలోనే మొదటి సారి షూటింగ్ చేసింది మేమే. సోలో బతుకే సో బెటర్ సినిమాను కూడా రిలీజ్ చేశాం. అప్పుడు భయభయంగానే చేశాం. వీలైనంత తక్కువ మందితో అన్ని జాగ్రత్తలు తీసుకుని చేశాం. కానీ ఇప్పుడు అంత భయం లేదు. అలవాటు అయింది.మన తెలుగు సినిమాకు ఉండే ఆడియెన్స్ ఎప్పుడూ ఉంటారు. మన వారి కోసం ఎన్నో మార్పులు చేర్పులు చేశాం. పాటలు కూడా కనెక్ట్ అయ్యేలానే పెట్టాం. మన తెలుగు ఆడియెన్స్ రీచ్ వేరు. ఒరిజినల్ సినిమాను చూసినా కూడా ఇది కూడా చూస్తారు. కొత్త చిత్రాల కోసం మన వాళ్లు ఎదురుచూస్తున్నారు. అదే మాకు అడ్వాంటేజ్. నేను కూడా ఇంకా ఈ సినిమాను చూడలేదు. ఎంతో ఎదురుచూస్తున్నాను.భవిష్యత్తు ప్రాజెక్ట్ల గురించి అధికారికంగా ప్రకటించేంత వరకు ఇప్పుడే ఏమీ చెప్పలేను. అన్ని రకాల పాత్రలను చేయాలని ఉంది. అన్ని రకాల జానర్లలో సినిమాలు చేస్తున్నాను. అది నాకు చాలా ఆనందంగా ఉంది. మాస్ట్రోలోనూ కొత్తగా కనిపిస్తాను. సినిమా చూశాక జనాలు కూడా అదే అంటారు. ఇంకా కొత్త పాత్రలను చేయాలని అనుకుంటున్నాను. నితిన్తో పని చేయడం ఎంతో సరదాగా ఉంటుంది. ఎప్పుడు షూటింగ్ ప్రారంభించాం.. ఎప్పుడు పూర్తి చేశామో కూడా తెలియకుండా గడిచింది. దర్శకుడు చిత్రయూనిట్ మొత్తం తమన్నా ఇలా అందరూ ఎంతో సహకరించారు.

# రౌడీ స్టార్ అలా ఆలోచించే వ్యక్తి కాదు!



విజయ్ దేవరకొండ మంచి కాన్సెప్ట్లను ఎంపిక చేసుకుని సినిమాలు చేసే హీరోనే కాని సక్సెస్ ఉన్న దర్శకుల వెంట పడే హీరో కాదు అనేది అభిమానుల మాట. అందుకే టక్ జగదీష్ నిరాశ పర్చినంత మాత్రాన ఆయన శివ నిర్వానతో సినిమాను క్యాన్సిల్ చేసుకుంటాడు అని అభిమానులు భావించడం లేదు. ఖచ్చితంగా వీరిద్దరి కాంబోలో సినిమా అయితే రావడం పక్కా. కాని కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు మాత్రం కనిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితమే వీరి కాంబో లో సినిమా కన్ఫర్మ్ అయ్యింది. ఆ సమయంలో చెప్పిన కథకు ఇప్పుడు పాన్ ఇండియా మెరుగులు అద్దాల్సిందిగా శివ నర్వానతో విజయ్ దేవరకొండ అన్నట్లుగా తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా విజయ్ దేవరకొండకు ప్రస్తుతం క్రేజ్ ఉంది. కనుక పాన్ ఇండియా స్క్రిప్ట్ కోరుకోవడం లో తప్పులేదు.శివ నిర్వాన ప్రస్తుతం ఉన్న కథను పాన్ ఇండియా కు తగ్గట్లుగా మార్చితే విజయ్ దేవరకొండ చేస్తాడు అనడంలో సందేహం లేదు. నిర్మాతలు కూడా బడ్జెట్ విషయంలో కాస్త పట్టు విడుపులు చూపించాల్సి ఉంటుంది. ఈ రెండు కనుక ఓకే అయితే విజయ్ దేవరకొండ టక్ వేసుకోవడం ఖాయం. వీరిద్దరి కాంబోలో రూపొందబోతున్న సినిమాను ఒక డీసెంట్ లవ్ స్టోరీతో తెరకెక్కించేలా ప్లాన్ చేశారట. కరోనా కారణంగా ఆలస్యం అయ్యిందే కాని లేదంటే ఇప్పటి వరకు వీరిద్దరి కాంబో మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చి ఉండేది. హీరో విజయ్ దేవరకొండ కెరీర్ ఆరంభం నుండి చూస్తే దర్శకుల విషయంలో ప్రయోగాలు చేస్తున్నాడు. ప్రతి దర్శకుడు కూడా ఒక్క ఫ్లాప్ తీస్తే అతడు సినిమాలకు పనికి రాడు అన్నట్లుగా అయిపోదు. అందుకే విజయ్ దేవరకొండ కొత్త వారికి అవకాశాలు ఇవ్వడంలో ముందు ఉంటాడు అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో లైగర్ సినిమాను చేస్తున్నాడు. షూటింగ్ కు కరోనా వల్ల బ్రేక్ ల మీద బ్రేక్ లు వస్తున్నాయి. ప్రస్తుతం చివరి దశ షూటింగ్ ను నిర్వహిస్తున్నారు. అతి త్వరలోనే సినిమా కు గుమ్మడి కాయ కొట్టబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే నెలలో సినిమా విడుదల తేదీని లైగర్ యూనిట్ సభ్యులు ప్రకటిస్తారట. బాలీవుడ్ హాట్ బ్యూటీ అనన్య పాండే నటిస్తున్న ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో కరణ్ జోహార్ తో కలిసి ఛార్మి మరియు పూరిలు నిర్మిస్తున్నారు. లైగర్ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా చేయబోతున్న సినిమాకు దర్శకత్వంను శివ నిర్వాన వహిస్తాడా లేదంటే సుకుమార్ రంగంలోకి దిగుతాడా అనే విషయంలో అతి త్వరలోనే స్పష్టత రాబోతుంది. విభిన్న తరహా సినిమా కావాలంటే శివ నిర్వానతో కలిసి వర్క్ చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరి రౌడీ స్టార్ పాన్ ఇండియా ఇమేజ్ కు తగ్గ స్క్రిప్ట్ ను టక్ డైరెక్టర్ రెడీ చేసేనా చూడాలి.

# అల్లు అర్జున్ - దళపతి విజయ్ లతో లిఫ్ట్ లో ఇరుక్కుంటే?



ఆస్తుల కంటే బంధాలు గొప్పవి అని చెబుతూ తీసిన ఫ్యామిలీ డ్రామా టక్ జగదీష్. నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శివ నిర్వాణ తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవల రిలీజైన సంగతి తెలిసిందే. పాతవాసనలతో ఫక్తు ఫార్ములాతో తీసిన ఈ చిత్రానికి ఫర్వాలేదనే టాక్ వినిపించింది. ప్రస్తుతం టక్ జగదీష్ ప్రమోషన్స్ ని నాని ఆస్వాధిస్తున్నాడు. ఈ చిత్రం ఇటీవల అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అయ్యింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో నాని కొన్ని సరదా ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. దళపతి విజయ్ – స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ లతో ఎలివేటర్ లో చిక్కుకుంటే వారికి ఏమి చెబుతావు? అని ప్రశ్నిస్తే.. ఆ ఇద్దరితో మీరు ఎందుకు మాట్లాడకూడదు గయ్స్.. నేను వినాలనుకుంటున్నాను అని చెబుతానని సరదాగా అన్నాడు.ఫహద్ ఫాసిల్ .. అనుష్క శెట్టిని అడగాలనుకుంటున్న ఒక ప్రశ్న ఏమిటి అని నానీని ప్రశ్నించగా.. ఫహద్ ఫాజిల్ ని అయితే తరువాత ఎప్పుడు కలుస్తాం? అని అడుగుతాను. అనుష్క శెట్టి ని అయితే..ట్రైలర్ విడుదలైనప్పటి నుండి మీరు నాకు ఎందుకు మెసేజ్ చేయలేదు? అని అడిగేస్తాను అని అన్నారు.తెలుగు సినిమా పరిశ్రమ లో దేనిని మార్చాలనుకుంటున్నారు? అనే ప్రశ్నకు నాని నిజాయితీగా స్పందించారు. నేను దీనిపై చెప్పగలనో లేదో నాకు తెలియదు.. కానీ చాలా ప్రెస్ మీట్లు ఉన్నాయి. చాలాసార్లు సినిమా కళాకారుల సంఘాలు... సమావేశాలు.. ఎన్నికల పేరుతో ప్రెస్ మీట్లు పెడుతున్నారు. ఒకరినొకరు నిందించుకుంటున్నారు. ఇది చాలా అనారోగ్యకరమైనది!! అని నేను అనుకుంటున్నాను. ఈ ధోరణిలో మార్పు వస్తుందని నేను ఆశిస్తున్నాను. ఎవరైనా దానిని నిలిపివేస్తారని నేను ఆశిస్తున్నాను.. అని నాని చెప్పాడు.

# ఇండియాస్ బిగ్గెస్ట్ స్టార్ ఓటీటీ డెబ్యూ



మూడు నాలుగు సంవత్సరాల క్రితం ఇండియాలో ఓటీటీ గురించి పెద్దగా చర్చ లేదు. హాలీవుడ్ సినిమాలు మరియు వెబ్ సిరీస్ లు మాత్రమే ఓటీటీలో స్ట్రీమ్ అవుతూ ఉండేవి. ఇండియాలో చాలా తక్కువ మంది ఓటీటీ అవగాహణ కలిగి ఉండేవారు. అతి తక్కువ సమయంలోనే పల్లెటూరు వాళ్లు.. మినిమం ఎడ్యుకేషన్ ఉన్న వారు కూడా ఇప్పుడు ఓటీటీని వినియోగిస్తున్నారు. అతి తక్కువ సమయంలో ఇండియాలో ఓటీటీ విప్లవం వచ్చింది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కరోనా కారణంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు ఓటీటీ వినియోగం వందల రెట్లు పెరిగింది. కరోనాకు ముందు వరకు చిన్న చిన్న తారలు మాత్రమే ఓటీటీలో సినిమాలు చేసేవారు.. కొత్త వారు ఫేడ్ ఔట్ అవుతున్న వారు మాత్రమే వెబ్ సిరీస్ ల్లో కనిపించే వారు. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. స్టార్స్ నుండి సూపర్ స్టార్స్ వరకు కూడా ఓటీటీ లో కనిపించేందుకు సిద్దం అవుతున్నారు.రెగ్యులర్ సినిమాలకు మరియు స్టార్ హీరోల సినిమాలకు ఏమాత్రం తక్కువ కాకుండా బడ్జెట్ విషయంలో భారీతనం ఉంటున్న ఓటీటీ కంటెంట్ కు ప్రేక్షకుల్లో ఆధరణ కూడా భారీగా ఉంటుంది. అందుకే పెద్ద హీరోలు ఓటీటీ దారి పడుతున్నారు. ఇప్పటికే పలువురు స్టార్ హీరోల సినిమాలు ఓటీటీలో విడుదల అయ్యాయి. కొందరు స్టార్స్ వెబ్ సిరీస్ ల్లో నటించారు. ఇప్పటి వరకు ఇండియన్ సినీ ప్రముఖులు ఎంతో మంది వెబ్ సిరీస్ ల్లో నటించారు. మొదటి సారి ఇండియాస్ బిగ్గెస్ట్ స్టార్ బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ వెబ్ సిరీస్ లో నటించేందుకు సిద్దం అవుతున్నాడు. ఇంత పెద్ద స్థాయి స్టార్ వెబ్ సిరీస్ లో నటించడం ఇదే మొదటి సారి అవ్వడంతో ముందు ముందు మరెంతో మంది ఓటీటీ డెబ్యూ ఇవ్వడం కన్ఫర్మ్ అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి.షారుఖ్ ఖాన్ గత కొంత కాలంగా ఆశించిన స్థాయిలో సక్సెస్ లను దక్కించుకోలేక పోతున్నాడు. ఈయన చివరిగా జీరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. ఆ సినిమా దెబ్బతో షారుఖ్ ఖాన్ దాదాపుగా మూడు సంవత్సరాల పాటు ప్రేక్షకులకు దూరం అయ్యాడు. ఎట్టకేలకు పఠాన్ అనే సినిమాను చేస్తున్నాడు. ఎన్ని ఫ్లాప్స్ పడ్డా.. మూడేళ్లు దూరంగా ఉన్నా కూడా షారుఖ్ కు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. అందుకే డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వారు షారుఖ్ ఖాన్ తో అతి భారీ వెబ్ సిరీస్ ను ప్లాన్ చేస్తుంది.స్క్రిప్ట్ తో పాటు అన్ని విషయాల్లో కూడా షారుఖ్ ఖాన్ సంతృప్తి చెందడటంతో అతి త్వరలోనే వెబ్ సిరీస్ పట్టాలెక్కబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రెండు మూడు వారాల్లో ఈ వెబ్ సిరీస్ ను అధికారికంగా ప్రకటించబోతున్నారు. రెండు మూడు సినిమాలు చేస్తూనే మరో వైపు ఈ వెబ్ సిరీస్ ను కూడా చేయబోతున్నాడు. ఈ వెబ్ సిరీస్ డైరెక్టర్ ఎవరు మరియు ఈ వెబ్ సిరీస్ ఇతర విషయాల గురించి తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే. వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు ఈ వెబ్ సిరీస్ వచ్చే అవకాశాలు ఉన్నాయి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989